

# మనం

చిత్తూరు | తిరుపతి

బుధవారం 9, జూలై 2025

4 పేజీలు




# సీజనల్ వ్యాదులు ముందస్తు జాగ్రత్తలు

**పండగ వాతావరణంలో మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్**

**జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**




తిరుపతి కలెక్టరేట్, జూలై 08 (మనం న్యూస్) ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, అధికారులు,మునిసిపల్ కమీషనర్లు, తాహసిల్దార్లు,మండల తదితర అధికారులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) అర్జీలు పరిష్కారంపై జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అర్జీలు బియాండ్ ఎస్-ఎల్ఏకు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను ఓపెన్ చేసి చూసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిజిఆర్ఎస్ కు వచ్చిన అర్జీలకు పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని సంబంధిత శాఖాధికారులను కలెక్టర్ హెచ్చరించారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల కనుగుణంగా సీజనల్ వ్యాదులు ప్రబలకుండా, పారిశుధ్య నిర్వహణ లోపం లేకుండా నగరపాలక సంస్థ, మునిసిపల్ , పంచాయత్ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మెడికల్ అధికారులు పిహెచ్సి ల పరిధిలో ప్రజలకు సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించాలన్నారు. 1వ తరగతి నుండి ఇంటర్ వరకు అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు కలసి జిల్లా నందు ఈ నెల 10న నిర్వహించే మెగా పేరెంట్స్, టీచర్ మీటింగ్ 2.0 ను పండగ వాతావరణంలో జరిపి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబందిత శాఖల అధికారులు సమన్వయము చేసుకొని పిల్లల తల్లిదండ్రులను, ప్రజా ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు. ఇందుకు సంబందించి ఇదివరకే విద్యా శాఖ ద్వారా జారి చేసిన సూచనలను తప్పని సరిగా పాటించాలన్నారు. పి 4లో భాగంగా ప్రతి జిల్లా అధికారి, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు, డివిజన్, మండల స్థాయి అధికారులు ఒక బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకోవాలన్నారు. ఈ శనివారం లోపు ప్రతి రెవెన్యు డివిజన్ లో కనీసం 20 మందికి తక్కువ కాకుండా బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్నారు. తాను కూడా కలెక్టరేట్ కార్యాలయ సమీపంలోని నక్కల కాలనీలో మూడు కుటుంబాలను గుర్తి0చానన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వ0 రైతు కుటుంబానికి రూ. 14,000/- కేంద్ర ప్రభుత్వం రూ. 6000/- వెరసి మొత్తం రూ. 20,000/- ఆర్థిక సహాయం అందించనున్నారు. ఆ మొత్తాలను ఈ నెల 17వ తేదీన విడుదల చేయాలని తెలిపారని, ఇందులో భాగంగా తహశీల్దార్ లాగిన్స్ లో దాదాపు 58,000 రికార్డ్స్ పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఇందుకు ఒకటి రాంగ్ డేటా కారణం కాగా, ఒక రైతుకి వేరోకరి ఆధార్ నెంబర్ లింక్ కావడం, రైతుల ఆధార్ నంబర్లను లాండ్ రికార్డ్స్ కి లింక్ చేయకపోవడం, మూడోది చాలా మంది రైతులకు ఒకే ఆధార్ నెంబర్ ఉండడం, అట్లాగే చాలా మంది రైతులకు ఒకే ఎక్స్టెంట్ ఉండడం ఇలా వివిధ కారణాల వల్ల అవన్నీ కూడా తహశీల్దార్ లాగిన్ కు ఫార్వర్డ్ చేయడం జరిగిందన్నారు. వీటిని త్వరగా సరిచేసి సాద్యమైనంత ఎక్కువ మంది అర్హత కలిగిన రైతులకు లబ్ది కలిగించేలా చూడాలన్నారు. జిల్లాలో 10,000 సిసిఆర్సి కౌలు రైతుల లక్ష్యానికి గాను దాదాపు ఇప్పటి వరకు 4500 చేసామని మిగిలిన 5500 మందికి కూడా ఈ అన్నదాత సుఖీభవ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రోజ్ మాండ్, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, డ్వామా పిడి శ్రీనివాసరావు, డిఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయశాఖ అధికారి ప్రసాద్, సివిల్ సప్లై అధికారి రాజు, ఎంప్లాయిమెంట్ అధికారి రమణ, ఎక్సైజ్ శాఖ అధికారి వాసుదేవ చౌదరి, మార్కెటింగ్ శాఖ అధికారి సురేంద్ర, పశుసంవర్ధక శాఖ అధికారి డా.ప్రసాద్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకం ద్వారా రైతు పొలంలో కొబ్బరిచెట్లు!

**పండ్ల తోట రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుంది: జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

తిరుపతి రూరల్, జూలై 08 (మనం న్యూస్) జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో పెద్ద ఎత్తున పండ్ల తోటల పెంపకం కార్యక్రమంలో భాగంగా మంగళవారం తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం, దుర్గ సముద్రం నందు మునికృష్ణయ్య అనే రైతు పొలంలో కొబ్బరి చెట్లు కలెక్టర్ చేతులు మీదుగా నాటడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 5 ఎకరాలు లోపు ఉన్న ఎస్సి ,ఎస్టి, చిన్న, సన్నకార రైతులుఈ పథకానికి అర్హులు అని తెలిపారు. జిల్లాలో నేడు 500 ఎకరాలలో కొబ్బరి చెట్లు నాటేల లక్ష్యంగా చేసుకొని నాటడం జరుగుతుందని చెప్పారు. జిల్లాలో ఈ పథకం ద్వారా ఒకే రకమైన పంటల పెంపకం కాకుండా రైతులకు నచ్చిన విధంగా వివిధ రకాల పండ్ల తోటల పెంపకం చేపడుతున్నామని తెలిపారు. పండ్ల తోటల పెంపకానికి నిర్వహణ ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అనంతరం పశువుల నీటితొట్టెను పరిశీలించి వేసవికాలంలో పశువులకు దాహం తీర్చేందుకు ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, తాసిల్దార్ రామాంజనేయులు నాయక్, ఎంపీడీవో రామచంద్ర రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యోగా తో సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ సాధ్యం: రిత్ దేవ్

**యువతకు మంచి ఉపాధి అవకాశం**

**పతాంజలి యోగ సమితి తిరుపతి. కైలాష్ , సోమేశ్వర్ బండ్ల**



తిరుపతి జూలై 8 మనం న్యూస్ : తిరుపతి నగరంలో పలుచోట్ల యోగా శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నామని ఈనెల 30వ తేదీ వరకు 25 రోజులు పాటు యోగ శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నామని అసిస్టెంట్ యోగా టీచర్స్ ట్రైనింగ్ ఇస్తున్నామని తద్వారా యువతకు ఆరోగ్యంతో పాటు మంచి ఉపాధ్యాయ అవకాసం కలుగుతుందని యోగా తో సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ సాధ్యమని పూజ్య రిత్ దేవ్ అన్నారు. పతాంజలి యోగ సమితి తిరుపతి. కైలాష్ , సోమేశ్వర్ బండ్ల ఆధ్వర్యంలో విద్యోదయ ఎడ్యుకేషనల్ సెంటర్ మంచినీళ్ల కుంట వెనకాల ఎల్ఐసి రోడ్ తిరుపతి నందు ఉదయం 5 గంటల నుండి 7:30 గంటల వరకు యోగ శిక్షణ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని తెలిపారు . స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో పతాంజలి యోగాసమితి వారు మాట్లాడుతూ ప్రతిరోజు యోగాతో ఆరోగ్యంగా ఆనందకరమైన జీవితాన్ని గడపవచ్చని వృత్తిపరమైన ఒత్తిడిలను తద్వారా దూరం చేసుకోవచ్చని అలాగే ఒక కుటుంబంలో ఒక సభ్యుడు యోగా నేర్చుకుంటే ఆ కుటుంబంలోని అలాగే బంధువులు స్నేహితులకు సమాజంలోని వారికి యోగా నేర్పించి ఆరోగ్యకరంగా ఆనందమైన జీవితాన్ని గడపడానికి సహాయపడుతుందని అలాగే వారి జీవితం సంపూర్ణంగా ఆరోగ్యంగా సామర్థ్యాలను చేరుకోవడానికి యోగా నేర్చుకున్న వారు సహకరించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు సోమేశ్వర్ బండ్ల, కైలాస్ జి, ఉమాపతి , రాధిక , ఉమా తదితరులు పాల్గొన్నారు.



## వైయస్సార్ ఘాట్ వద్ద అంజలి ఘటించిన తిరుపతి జిల్లా కాంగ్రెస్ శ్రేణులు.

శ్రీకాళహస్తి, జులై 08,మనం న్యూస్: దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా ఇడువులపాయ, వైయస్సార్ ఘాట్ వద్ద పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి తో కలిసి తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమం లోడిసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు.తలపా దామోదరం రెడ్డి,పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, నెల్లూరు జిల్లా ఇంచార్జ్ మాంగాటి గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్సార్ జయంతి వేడుకల్లో పీలేరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బాలిరెడ్డి.

కలికిరి జూలై 8 మనం న్యూస్ :ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతి వేడుకలను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పీలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బాలిరెడ్డి సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ఆయన సమాధి కి షర్మిల, విజయమ్మ తో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భాందవుడు నిరుపేదల పెన్నిదిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలచిన వ్యక్తి వై.యస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు. ఆయన కు కాంగ్రెస్ పార్టీ రెండు సార్లు ముఖ్యమంత్రి గా అవకాశం కల్పించిందన్నారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ తో విడదీయలేని అనుబంధమన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి గా రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్య శ్రీ, రైతులకు ఉచిత విద్యుత్ , విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.

## రేణిగుంటలో వైయస్సార్ జయంతి వేడుకలు



రేణిగుంట: జూలై 8, మనం న్యూస్ ప్రతినిధి: దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను రేణిగుంట ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలోని వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం మరియు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన వైయస్సార్సీపి శ్రేణులు.. అనంతరం భారీ కేకును కట్ చేసి పలువురికి పంచిపెట్టారు..ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సంధ్యా మండల అధ్యక్షుడు గంగారి రమేష్ ఎంపీపీ హరి ప్రసాద్ రెడ్డి, డిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ గున్నేరి సుధాకర్ రెడ్డి సీనియర్ యువనేత శ్రీధర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, మైనారిటీ నేత అబ్దుల్ ఖాదీర్, శ్రీకాళహస్తి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు షేక్ పర్వీన్, జాన్ బాబు, నాగరాజు, కన్నయ్య ప్రకాష్ రామ్మోహన్, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



## కిరాణా షాప్ లపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు

శ్రీకాళహస్తి జూలై 8 మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణంలోని పలు కిరాణా దుకాణాలపై ఆకస్మిక తనిఖీలను జడ్పీ బాయ్స్ హై స్కూల్ పరిసర ప్రాంతాలలో ఉన్న కిరాణా దుకాణాలపై వన్ టౌన్ సీఐ గోపి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు పలు కిరాణా దుకాణాల వద్ద ఆయా దుకాణాలలో బీడీలు సిగరెట్లు టిబాకో ఉత్పత్తులను అమ్మటం నిషేధమని చట్టరీత్య నేరమని అంటే షాపులను గుర్తించి వారికి చలానాలు విధించడం జరిగిందని సీఐ గోపి తెలిపారు ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టెక్నాలజీ సాయంతో సకాలంలో శ్రీవారి దర్శనం అయ్యేలా చర్యలు

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహకారం తీసుకోవాలి : టిటిడి ఈవో జె. శ్యామలరావు**



తిరుపతి(టిటిడి),జూలై 8,మనం న్యూస్:కలియుగ దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఆధునిక టెక్నాలజీ సాయంతో నిర్దేశించిన సమయానికి దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు టిటిడి ఈవో జె. శ్యామల రావు సూచించారు. టిటిడి కార్యనిర్వాహనాధికారి సమావేశ మందిరంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మంగళవారం టిసిఎస్, ఏఐ ప్రతినిధులు, టిటిడి ఐటీ అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, శ్రీవారి దర్శనానికి సర్వదర్శనం, సమయ నిర్దేశిత సర్వదర్శనం (ఎస్.ఎస్.డి), ప్రత్యేక ప్రవేశ దర్శనం (ఎస్.ఈ.డి), దివ్యదర్శనం తదితర మార్గాల ద్వారా తిరుమలకు భక్తులు వస్తుంటారని, సదరు భక్తులకు ఆధునిక సాంకేతికత, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తదితర అడ్వాన్స్ టెక్నాలజీ సాయంతో సకాలంలో దర్శనం చేయించడంపై తగు చర్యలు తీసుకోవాలని వారిని కోరారు. భక్తులు శ్రీవారి దర్శనానికి క్యూలైన్లలో చేరినప్పటి నుండి దర్శనం అయ్యే వరకు టెక్నాలజీని ఉపయోగించి శ్రీవారి దర్శనం సులభతరం చేయించే అంశానికి సంబంధించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశంపై నిర్దిష్ట నిర్ణయానికి వచ్చేందుకు టిసిఎస్ ప్రతినిధులు, ఏఐ ప్రతినిధులు టిటిడి ఐటీ విభాగం ప్రతినిధులు సమిష్టిగా తరచూ సమావేశాలు నిర్వహించి ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

టిటిడిలో ఇప్పటి వరకు టిటిడి సిబ్బందితో భక్తులను ధృవీకరించడం జరుగుతోందని, సాంకేతిక రంగంలో వేగంగా మారుతున్న మార్పులకు అనుగుణంగా క్యూఆర్ కోడ్, ముఖ గుర్తింపు పద్ధతి ద్వారా భక్తులను ధృవీకరించి మరింత సమయాన్ని ఆదా చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఈవో కోరారు. అదే విధంగా శ్రీవారి దర్శనానికి భక్తులకు కేటాయించిన సమయానికి రాకపోవడం మూలంగా మరింత ఆలస్యం అవుతోందని, భక్తులను నిర్దేశించిన సమయానికి వారికి కేచాయించిన ప్రాంతానికి వచ్చేలా భక్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. తద్వారా మరింత సమయం ఆదా కావడమే కాక, భక్తులకు సంతృప్తికరమైన శ్రీవారి దర్శనం చేయించవచ్చని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని ఉపయోగించాలని ఆయన అన్నారు అంతకుముందు, భక్తులు క్యూలైన్లలో ప్రవేశించినప్పటి నుండి కంపార్ట్మెంట్లలో ఎంత సేపు ఉంటున్నారు, క్యూలైన్లలో భక్తులు చేరినప్పటి నుండి శ్రీవారి దర్శనానికి ఎంత సమయం అవుతోంది, అనంతరం ఆలయం నుండి వెలుపలికి రావడానికి ఎంత సమయం పడుతోంది, సమయ నిర్దేశిత సర్వదర్శనం ( ఎస్.ఎస్.డి), ప్రత్యేక ప్రవేశ దర్శనం (ఎస్.ఈ.డి), దివ్యదర్శనం, ఆర్జిత సేవలకు భక్తులు దర్శనం కోసం వేచియున్న సమయాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టిసిఎస్ ప్రతినిధులు వివరించారు.

ఈ సమావేశంలో టిటిడి ఐటీ విభాగం జీఎం శేషా రెడ్డి, ఏజీఎం వేంకటేశ్వర చౌదరి తదితర అధికారులు పాల్గొన్నారు.

## టీటీడీ అన్యమత ఉద్యోగస్తుడు ఏఈఓ రాజశేఖర్ బాబు సస్పెన్షన్



తిరుపతి, జూలై 08,మనం న్యూస్:టీటీడీలో తిరుపతి మార్కెటింగ్ గౌడన్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏ.రాజశేఖర్ బాబు ప్రవర్తనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేస్తూ మంగళవారం టీటీడీ అధికారులు ఉత్తర్వులు చేయడం జరిగింది.తిరుపతి జిల్లా పుత్తూరులోని స్వగ్రామంలో రాజశేఖర్ బాబు ప్రతీ ఆదివారం స్థానిక చర్చి ప్రార్థనల్లో పాల్గొంటున్నారని అతనిపై పిర్యాదులు అందాయి . ఈ వ్యవహారంతో టీటీడీ ఉద్యోగిగా ఆయన సంస్థ ప్రవర్తనా నియమావళిని పాటించలేదని భావించడమేకాక, హిందూ ధార్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగి అయివుండి భాద్యతారహితంగా వ్యవహరించడం జరిగింది.ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికను, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం ఆయనపై శాఖపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఆయనను తక్షణమే సస్పెండ్ చేస్తూ టీటీడీ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు.

# జూలై 10 న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 నిర్వహణ

**మండల స్థాయిలో ఎంపిడి ఓ లు, తహశీల్దార్ లుతో పాటు మున్సిపల్ కమిషనర్ లు కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చేపట్టాలన్నారు**

**ప్రతి పాఠశాలకు ఒక అధికారి పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల**

**ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కార్యక్రమాలు**

**తల్లి పేరుతో మొక్క నాటడం ఈ ఏడాది ప్రత్యేకం**

**ప్రజా ప్రతినిధులకు కార్యక్రమ వివరాలను అందించి ఆహ్వానం పంపాలన్నారు**

**విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొనేలా అవగాహన కల్పించే సదవకాశంగా భావించాలి:జిల్లా కలెక్టర్**

(చిత్తూరు, జూలై 08 మనం న్యూస్): విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొనేలా అవగాహన కల్పించే సదవకాశంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 ను భావించి ఎం ఈ ఓ లు, ఎంపిడి ఓ లు, తహశీల్దార్ లు, మున్సిపల్ కమిషనర్ లు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.

జిల్లాలో జూలై 10 న నిర్వహించనున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 నిర్వహణ ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఎంపిడి ఓ లు, తహశీల్దార్లు, ఎంఈఓ లతో, మున్సిపల్ కమిషనర్ లు, జిల్లా స్థాయి అధికారులు, స్పెషల్ ఆఫీసర్ లతో మంగళవారం ఉదయం సమయంలో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూలై 10న జిల్లాలో ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 నిర్వహించబడుతుందని, ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు.



మండల స్థాయిలో ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, పోలీస్ శాఖ నుండి ఒక అధికారి మరియు మున్సిపల్ కమిషనర్లు, జిల్లా స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు ఒక్కొక్క పాఠశాలలో కార్యక్రమానికి హాజరుకావాలని, స్పెషల్ ఆఫీసర్లు కార్యక్రమాన్ని సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. శాసనసభ్యులు, మండలి సభ్యులకు కార్యక్రమ వివరాలను ముందుగా సమాచారం అందించాలని, ప్రజా ప్రతినిధులు పాల్గొననున్న పాఠశాల వివరాలను ఎంపిడిఓ లకు, తహశీల్దార్లకు, మున్సిపల్ కమీషనర్లకు ,ఎంఈఓ లు ముందుగా సమాచారం అందించాలన్నారు. కొన్ని పాఠశాలలలో పూర్వపు విద్యార్థులు, దాతలు, తదితరులు కూడా హాజరయ్యే అవకాశం ఉందన్నారు. తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్న పాఠశాలకు పరిమిత సంఖ్యలో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమ నిర్వహణ పై ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ వారికి ముందుగా తెలియజేయడం జరిగిందని, మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు సమన్వయం చేసుకుని కార్యక్రమం నిర్వహించాలన్నారు. కార్యకమం జూలై 10 న ఉదయం 9 గం.లకు ప్రారంభమవుతుందని, ఉ.11.00 గం.ల వరకు తరగతి గదులలో విద్యార్థుల తల్లిదండ్రులతో టీచర్ లు సమావేశం అవుతారని, ఈ సమావేశం ద్వారా విద్యార్థుల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, విద్య పరంగా విద్యార్థుల పరిస్థితి, అభ్యాసనా సామర్థ్యం పెంపుకు మెళకువలు, తదితర వివరాలను తల్లిదండ్రులకు టీచర్లు వివరించడం జరుగుతుందని, తరువాత ఉ.11.00 గం.ల నుండి ఉ.11.20 గం.ల వరకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉ.11.30 నుండి పాఠశాల ప్రాంగణంలో ప్రజా ప్రతినిధులు, పూర్వపు విద్యార్థులు, అధికారులు, దాతల ఆధ్వర్యంలో తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశం ద్వారా విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తుకు అవసరమైన విలువైన సందేశం, మాదకద్రవ్యాలు వినియోగం అరికట్టడం, సైబర్ క్రైమ్, సోషల్ మీడియావలనఅనర్థాలు, ప్రజలకుఅందించడంజ రుగుతుందన్నారు. జిల్లాలోని దాదాపు 2 వేల పాఠశాలలలో 1 వ తరగతి నుండి 10 తరగతి వరకు, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు 35,000 మందివిద్యా నభ్యసిస్తున్న సుమారు 3 లక్షల మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొనేలా అవగాహన కల్పించే సదవకాశంగా ఈ కార్యక్రమాన్ని చూడాలన్నారు. పిల్లలే ఆహ్వానాలను తల్లి దండ్రులకు అందిస్తారని, ఆహ్వానం తో పాటు ఒక ఫార్మాట్ ను కూడా ఇస్తారని, తల్లి తండ్రులు ఆ ఫార్మాట్ పై వారి అభిప్రాయాన్ని రాసి ఇస్తారని పేర్కొన్నారు. పండగలా నిర్వహించే ఈ కార్యక్రమాలలో పాఠశాల అభివృద్ధికి కావలసిన మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల చదువు, భవిష్యత్తు, ఆరోగ్యం తదితర అంశాల పై చర్చ జరుగుతుందని, టీచర్, స్టూడెంట్, పేరెంట్స్ తో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థి గత ఏడాది సాధించిన ప్రతిభ ను, ఈ ఏడాది సాధించవలసిన దాని గురించి చర్చ జరుగుతుందన్నారు. ఈ సమావేశం లోపలే విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు జరిపి వారి ఆరోగ్య స్థితి పై 10 న వారికీ అందించే హొలిస్టిక్ కార్డ్స్ నందు రిమార్క్స్ కాలం లో రిపోర్ట్ చేసి ఇస్తారని తెలిపారు.పాఠశాలప్రాంగణంలో మొక్కలు నాటడం, మధ్యాహ్న భోజన పథకం కింద భోజన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.

# ఇదేనా ప్రజాస్వామ్యం.. ప్రజలకు స్వేచ్ఛగా తిరిగే అవకాశం లేదా!

వైసీపీ నాయకులకు పోలీసులు నోటీసులు!వైసీపీ నాయకుడు పూతలపట్టు జగదీశ్వర్ రెడ్డి:పూతలపట్టు జూలై 8(మనం న్యూస్):ఇదేనా ప్రజాస్వామ్యం ప్రజలకు స్వేచ్ఛగా తిరిగే అవకాశం లేదా అంటూ పూతలపట్టు వైఎస్ఆర్సిపి నాయకుడు పూతలపట్టు జగదీశ్వర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు పూతలపట్టు మండలంలోని పలువురు వైసిపి నాయకులకు మంగళవారం ఉదయం వాళ్ళ ఇంట్లో వద్దకు వెళ్లి పోలీసులు నోటీసులు ఇచ్చారు ఈనెల తొమ్మిదిన పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాల్యం మార్కెట్ యార్డుకు మామిడి రైతులకు సంఘీభావం తెలపడానికి వస్తున్న మాజీ ముఖ్యమంత్రి జగదీశ్వర్ రెడ్డి వస్తున్న విషయం తెలిసిందే ముందు జాగ్రత్త చర్యగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని వైఎస్ఆర్సిపి నాయకుల గౌహతి సుబ్బారెడ్డి నాయకులు జగదశరెడ్డి మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి కలిపిమండలంలోని సుమారు 30 మందికి పైగా పోలీసులు నోటీసులు చారి చేశారు ముందు జాగ్రత్త చర్యగా నాయకులు జనాలన సభకు తరలిస్తారని దీనివలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఉద్దేశంతో ప్రజలను కట్టెడు చేయటానికి ముందుస్తగా నోటీసులో ఇవ్వడం జరిగిందన్నారు ఇటీవల జగన్ కాన్వాయ్ వద్ద జరిగిన ప్రమాదాలు దుష్ట ముందస్తుగా నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ఆయన పేర్కొన్నారుఎన్ని అడ్డంకులు సృష్టించిన బంగారు పళ్లెంలో జరుగు జగన్ కార్యక్రమానికి వెళ్లే తీరుతామని జగదీశ్ రెడ్డి అన్నారు నోటీసులో ఇవ్వడానికి వెళ్లిన పోలీసులకు ఆయన సమాధానం చెప్పారు జగన్ కార్యక్రమం విజయవంతం అవుతుందని ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ ఎక్కడ వైసిపి నాయకులు సభకు వెళ్లకుండా కట్టిడి చేయడం ప్రయత్నం చేస్తుందని అన్నారుఎన్ని అడ్డంకులు సృష్టించినపోలీసులు ఇచ్చిన నోటీసులకు లోబడి దానికి కార్యకర్తలు నాయకులు పార్టీలు కచ్చితంగా రైతు సోదరులు ఆపలేరుని అని అన్నారు ప్రజలు స్వేచ్ఛగా తిరిగే అవకాశం కూడా తెలుగుదేశం పార్టీ కల్పించలేదని ఆయన వాపోయారు బంగారుపాళ్యంలో జగన్ కార్యక్రమాన్నిఎవరు ఆపలేని ఆయన చిరునవ్వుతో వారికి సమాధానం ఇచ్చారు కార్యక్రమాలు

# స్విమ్స్ ఆధ్వర్యంలో పెదపరియ, తొట్టంబేడులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో మంగళవారం ఓజిలి మండలం పెదపరియ పిహెచ్ సి, తొట్టంబేడు మండలం తొట్టంబేడు పిహెచ్ సిలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.






పింక్ బస్ క్యాంపులు జరిగే పిహెచ్సీలు

జులై 10న అత్తివరం, వివి పాళెం.

జులై 11న చెంబేడు, పెళ్లకూరు.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పెదపరియ వైద్యాధికారి డాక్టర్ జి.శివ వినీష, తొట్టంబేడు వైద్యాధికారులు డాక్టర్ లహరిణి, డాక్టర్ శివపూజ, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్య భాను, డాక్టర్ హరిత,

సిహెచ్ఓ బి.చలపతి, ఏఎన్ఎం జె.నాగలక్ష్మి, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలే మానవ మనుగడకు మూలం: జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

**ప్రాణ యోగ ఆశ్రమంలో వృక్షారోపణ 2025 కార్యక్రమం ప్రారంభం.**





రామచంద్రపురం : మానవ మనుగడకు మొక్కలే మూలాధారమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. మంగళవారం రామచంద్రపురం మండలం, కుప్పం బాదు రు సమీపంలోని ప్రాణ యోగ ఆశ్రమంలో వృక్షారోపణ2025 కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు. ప్రాణ యోగ ఆశ్రమ నిర్వాహకులు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులలో మొక్కల పెంపకానికి ముందుకొచ్చిన ప్రాణ యోగ ఆశ్రమ పీఠాధిపతి కైలాస్ గురుజీకి అభినందనలు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పెంపొందించడం కోసం కృషి చేస్తే పర్యావరణ పరిరక్షణ,, సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చున్నారు. అనంతరం ప్రాణ యోగ ఆశ్రమం ఆధ్వర్యంలో రావి , మర్రి చెట్ల నాటారు. ఆశ్రమం పక్కన ఉన్న ప్రజల ఫారెస్ట్ భూమిలో పచ్చదనాన్ని పెంపొందించడం కోసం 300మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించడం హర్షనీయమన్నారు. ప్రాణ యోగ ఆశ్రమ కైలాష్ గురుజీ మాట్లాడుతూ "వృక్షాన్ని నాటడం అనేది భవిష్యత్తును నాటడమే. ఆధ్యాత్మికత చైతన్యంతో నాటినప్పుడు అది ఆధ్యాత్మిక కార్యంగా మారుతుంది %-% దీనివలన భూమికే కాదు, జీవాత్మకూ మహోన్నతమైన ఉపయోగం కాగలదు," అని పేర్కొన్నారు. వృక్షారోపణ 2025 అనేటువ ంటి కార్యక్రమం ప్రకృతి పరిరక్షణతో పాటు, ఆధ్యాత్మికతను సమాజంలో బలపరిచే శుభారంభమన్నారు. ఆశ్రమ నిర్వాహకులు తెలంగాణ, తమిళనాడు, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వేలాది మందికి యోగ, ధ్యానం, ఆధ్యాత్మిక దైవచింతలపై చక్కటి అవగాహన కల్పించడం సంతోషమన్నారు. అనంతరం ప్రాణ యోగ ఆశ్రమంలో పరిశుభ్రత పచ్చదనాన్ని భక్తుల వసతి భవనాలు, గోశాలలను పరిశీలించారు. ప్రాణ యోగ ఆశ్రమ నిర్వాహకులు కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ను దుస్సాలువాతో సన్మానించి, జ్ఞాపకం అందజేశారు. ఈ వృక్షారోపణ కార్యక్రమంలో తిరుపతి ఐఐటి డైరెక్టర్ కే ఎన్ సత్యనారాయణ, ఐఆర్ఎస్ అధికారిణి పాయల్ గుప్తా, భారతీయ విద్యాభవన్ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణరాజు, ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి. రాజేంద్ర ప్రసాద్, రాయుడు. ఎంపీడీవో ఇందిరమ్మ, డిప్యూటీ తహసిల్దార్ అన్వర్ భాష, ఏపీవో సుజాత, వ్యవసాయ శాఖ అధికారిణి మమత, వీఆర్వో రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల పవిత్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత: టీటీడీ



తిరుమల,జూలై 8,మనం న్యూస్:ప్రపంచ ప్రఖ్యాత హిందూ ధార్మిక క్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది.మంగళవారం సాయంత్రం తిరుమలలోని ఉద్యోగుల గదుల కౌంటర్ (ఎంబీసీ 34) వద్ద కొందరు భక్తులు గదుల కేటాయింపు కోసం ఎదురుచూస్తుండగా విజయవాడకు చెందిన ముని శంకరయ్య, రవిప్రసాద్, తిరుపతికి చెందిన మోహన్ కృష్ణల మధ్య ఘర్షణ నెలకొంది.భక్తుల రద్దీ సాధారణంగా ఉండడంతో మంగళవారం తిరుమలలో గదులు అందుబాటులోనే ఉన్నాయి.అయినప్పటికీ సిఫార్సు లేఖలు కలిగిన భక్తులు సహనాన్ని కోల్పోయి ఘర్షణ వాతావరణం సృష్టించడం బాధాకరం.ఇకపై సిఫార్సు లేఖలు కలిగిన భక్తులు తోటి భక్తులను ఇబ్బంది పెడితూ త్వరితగతిన గదులు పొందాలని ప్రయత్నించినా లేదా ఘర్షణకు పాల్పడినా, అటువంటి భక్తుల ఆధార్ కార్డులను బ్లాక్ చేయడం జరుగుతుందని హెచ్చరించడమైనది.తిరుమలలో భక్తుల రద్దీ, వసతి గదుల లభ్యతను దృష్టిలో ఉంచుకుని సంయమనం పాటించాలని భక్తులకు మరోసారి విజ్ఞప్తి చేయడమైనది..

## వై.కా.పా ను బలోపేతం చేస్తా - ఉమ్మడి జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి రెడ్డిచెర్ల నరేష్ బాబు



చిన్నగొట్టిగల్లు జూలై 8మనం న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం కార్యదర్శి రెడ్డిచెర్ల నరేష్ బాబు స్పష్టం చేశారు. మంగళవారం ఎర్రవారిపాలెం స్థానిక విలేకరుల సమావేశంలో రెడ్డిచెర్ల నరేష్ బాబు మాట్లాడుతూ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పార్టీ పదవుల నియామకంలో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, యువ నాయకుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లు తన పై నమ్మకంతో ఉమ్మడి చిత్తూరు జిల్లా వైస్సార్సీపీ విద్యార్థి విభాగం కార్యదర్శి గా నియమించడం సంతోషదాయకం గా ఉందన్నారు.అందుకు వారికి ఆయన కృతజ్ఞతలను తెలిపారు. చెవిరెడ్డి నాయకత్వాన్ని స్వాగతిస్తూ ఈసారి జరగబోయే ఎన్నికలలో చెవిరెడ్డి విజయానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.అందుకోసం గ్రామస్థాయి నుంచి ప్రతి కార్యకర్త ఒక సైనికుని వలే శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజల ఘటించిన గౌహతి



సుబ్బారెడ్డి:పూతలపట్టు జూలై 8(మనం న్యూస్): ప్రియతమ నాయకుడు ,మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ పుట్టినరోజు సందర్భంగావైసిపి పార్టీ నాయకురాలు , శ్రీమతి పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి గారి ఆధ్వర్యంలో లెజెండ్రీ లీడర్ పూతలపట్టు సుబ్బారెడ్డి గారి భీమేశ్వర్ నివాసంలోమంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి, కేక్ కటింగ్, పలు సేవా కార్యక్రమాలు చేపట్టారుఅనంతరం ఆకనాం బట్టు గ్రామం నందు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ఘటించారు అదేవిధంగా కొత్తకోట హైవే రోడ్డు పక్కన ఉన్న వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారుకార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి మాజీ కన్వీనర్ సుధాకర్ రెడ్డి జై చంద్ర రెడ్డి ఆకనాం బట్టు సర్పంచ్ ఎంఎస్ మనీ జడ్పిటిసి దేవిక ఎంపీపీ కుమారి చంద్ర ఎంపీటీసీ దేవకి నాగరాజ్ తదితరులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



రైతు బాంధవుడు పేదల పెన్నిధి సంక్షేమ ప్రదాత స్వర్గీయ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను తిరుపతి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బాలగురం బాబు శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపామోదర రెడ్డి సూచనల మేరకు తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో తొట్టంబేడు మేజర్ పంచాయతీలోని చంద్రబాబు నాయుడు ఎస్టీ కాలనీలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి చాక్లెట్లు బిస్కెట్లను పిల్లలకు పంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్ గా మార్చి అన్నదాతలకు అండగా నిలిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషించి కాంగ్రెస్ పార్టీ అధిష్టాన అండదండలతో రాష్ట్రాలో అభివృద్ధి పరుగులు పెట్టించిన ముఖ్యమంత్రి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి పేదలను అక్కున చేర్చుకొని నిరుపేద గుండెల్లో వెలిగిన మహా నాయకుడు అందరికీ సుపరిచితుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు జంగాలపల్లి సురేందర్ రెడ్డి, శ్రీకాళహస్తి యూత్ ప్రెసిడెంట్ ఎర్రటి అంటోనీ ,శ్రీకాళహస్తి మండల యూత్ ప్రెసిడెంట్ వై నవీన్, జిలాన్ ,చందు, శంకర్ ,మహేష్ ,నాగరాజు ,అరవింద్, దేవా, సారథి ,షాన్ మైకేల్, అల్లావుద్దీన్ ,చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గ శ్రీవైయస్ చిత్రపటానికి నివాళి అర్పించినవైసీపీ నాయకుడు పూతలపట్టు జగదీశ్వర్ రెడ్డి

పూతలపట్టుజూలై 8 (మనం న్యూస్):మాజీ ముఖ్యమంత్రి స్వర్గ శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ పుట్టినరోజును పురస్కరించుకొని పూతలపట్టుశ్రీ వెంకటేశ్వర కళ్యాణం మండపం నందు మంగళవారం సాయంత్రం వైసీపీ నాయకుడు పూతలపట్టు జగదీశ్వర్ రెడ్డి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకుడు దేశంలో ఇంకా ఎవరు పుట్టలేదని ఆయన ప్రతినిత్యం పేద బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం జరిగిందన్నారు ఆయన ఈరోజు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరం అన్నారు ఆయన కుమారుడైన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు మనమందరం తోడ్పాటు అందిద్దామన్నారు ఆయనతోపాటు నాయకులు ఖాదరవల్లి అమర్నాథ్ మల్లికార్జున శెట్టి రషీద్ సద్దాం గౌస్ మెడికల్ షాప్ బాబు రెడ్డి మాసలమణి జీవరత్నం తదితరులు పాల్గొని అనంతరం జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కట్ చేసి అందరికీ పంచిపెట్టి నినాదాలు చేసి నివాళులు అర్పించారు

## భక్తులను మోసం చేస్తున్న బ్యాంక్ సిబ్బంది

**పైన కింద రూ. 500 టికెట్లు... లోపల మాత్రం రూ.200 టికెట్లు...**



శ్రీకాళహస్తి, జూలై 8 మనం న్యూస్: ప్రత్యేక టికెట్ల మోసం బయటపడింది. దీనిపై భక్తులు కౌంటర్ లోని ఉద్యోగిని నిలదీశారు. అతను సక్రమంగా సమాధానం చెప్పక పోవడంతో ఇవో బాపిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో బెంగళూరుకు చెందిన 9మంది భక్త బృందం ఇవో కార్యాలయం సమీపంలో ఉన్న కౌంటర్లో రూ. 500 టికెట్లు కొనుగోలు చేశారు. కౌంటర్ లోని యూనియన్ బ్యాంకు ఉద్యోగి టికెట్లకు పైన 500 రూపాయలు టికెట్ 1 కింద 500 టికెట్ మధ్యలో రెండు వందల రూపాయలు టికెట్లను పెట్టి స్టాప్లర్ తో పిన్ వేయడం జరిగింది. అనుమానం వచ్చిన భక్తులు టికెట్లను పరిశీలించారు. పైన కింద మాత్రమే 500 రూపాయలు టికెట్లు, మధ్యలో 200 రూపాయల టికెట్లు ఉండడంతో కౌంటర్ లోని బ్యాంకు ఉద్యోగిని ప్రశ్నించారు. అతను సక్రమంగా సమాధానం చెప్పక పోవడంతో వాదనకు దిగారు. ఈ విషయాన్ని భక్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఇవో బాపిరెడ్డి భక్తులను, యూనియన్ బ్యాంకు ఉద్యోగిని పిలిచి విచారణ చేశారు..... దళారులు లేకపోవడంతో బట్టబయలు.... ప్రత్యేక టికెట్ కౌంటర్లలో ఈ విధమైన మోసం ఎంతో కాలంగా జరుగుతూ ఉందనే ఆరోపణ ఉంది. దళారులు భక్తుల తరఫున టికెట్లను కొనుగోలు చేయటం వారే దర్శనానికి తీసుకెళ్లడం జరుగుతోంది. స్కానింగ్ కేంద్రాల సిబ్బంది, కంచు గడపల వద్ద ఉన్న అధికారులు, సిబ్బంది టికెట్ల ధరలను పరిశీలించడం లేదు. దీంతో ఈ మోసం ఎంతో కాలంగా జరుగుతున్నట్లు సమాచారం. బెంగళూరుకు చెందిన భక్తులు నేరుగా టికెట్లను కొనుగోలు చేసి పరిశీలించడం వల్ల మోసం బయటపడింది. టికెట్ కౌంటర్ లోని సిబ్బంది దళారులు కలిసి ఈ మోసానికి పాల్పడుతున్నట్లు సమాచారం.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం. ఎమ్మెల్యే పులివర్తి నాని. తిరుపతి రూరల్ టిడిపి అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి



తిరుపతి రూరల్, జూలై 08 (మనం న్యూస్) తిరుపతి రూరల్ మండలం తిరుమల నగర్ పంచాయతీ పరిధిలోని కోళ్లఫారం- 2 లో 5వ రోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని. తిరుపతి రూరల్ టిడిపి అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికిన మహిళలు, నాయకులు, కార్యకర్తలు. రాజరాజేశ్వరి దేవి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. గ్రామ పంచాయతీలోని ఇంటి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు సుపరిపాలనలో చేసిన అభివృద్ధిని తెలిపే కరపత్రాలు పంచుతూ కొనసాగుతున్న కార్యక్రమం. ఉమ్మడి మంగళం పంచాయతీ పరిధిలోని ఇప్పటివరకు జరిగిన, జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మరపురాని మహానేతకు జన్మదిన వేడుకలు

**వాడ వాడలా కేక్ కట్ చేసి సంబరాలు**

**ప్రతి మండల కేంద్రంలో పేదలకు అన్నదానం**



చంద్రగిరి జులై 8 మనం న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం 7.30 గంటల నుంచే వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఆయా గ్రామాల్లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చెపట్టారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో వైఎస్ఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పలు చోట్ల పేదలకు అన్నదానం చేసి వైఎస్ఆర్ పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. చంద్రగిరి మండల కేంద్రంలో భారీ కేక్ కట్ చేసిన నాయకులు జన్మదిన వేడుకలకు హాజరైన నేతలు, కార్యకర్తలతో కలసి అల్పాహారం వితరణ చేశారు. అలాగే పాకాల మండల కేంద్రంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. అలాగే తిరుపతి రూరల్ మండలం లింగేశ్వరనగర్ పంచాయతీలో మహానేత వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి పేదలు అందరికీ అన్నదానం చేశారు. చంద్రగిరి, పాకాల, తిరుపతి రూరల్ మండలాల్లో జరిగిన వైఎస్ఆర్ జయంతి వేడుకలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరై పార్టీ నేతలు, కార్యకర్తలతో సరదాగా గడిపారు. అనంతరం మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆయా ప్రాంతాలకు చేసిన మంచిని గుర్తు చేసుకున్నారు.

**పండుగలా జన్మదిన వేడుకలు**

మహానేత వైఎస్ఆర్ జన్మదిన వేడుకలను ప్రతి పంచాయతీలో పండుగలా జరుపుకున్నారు. మహానేత విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విగ్రహాలు లేని చోట చిత్ర పటాలను ఏర్పాటు చేసుకున్న గ్రామస్తులు స్వీట్లు పంచుకుని వైఎస్ఆర్ ప్రజలకు చేసిన మంచి గురించి గుర్తు చేసుకున్నారు. మహానేత జన్మదినం సందర్భంగా వైఎస్ఆర్ సీపీ నేతలు, కార్యకర్తలు ఆయా మండల కేంద్రాల్లో తమదైన శైలిలో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా పర్యటించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాలు పంచుకుని పార్టీ నేతలు, కార్యకర్తలకు అండగా నిలబడ్డారు.అనంతరం చంద్రగిరి ఏరియా ఆసుపత్రిలో పేసెంట్లకు స్వీట్స్, పండ్లను పంపిణీ చేశారు. చంద్రగిరిలో జరిగిన వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో యంపిపిలు హేమేంద్రకుమార్ రెడ్డి,మూలం బాబు, వైఎస్సార్ సిపి నాయకులు మల్లం చంద్రమౌళిరెడ్డి, కొటాల చంద్రశేఖర్ రెడ్డి,వైఎస్ యంపిపి బొజ్జా వెంకటరత్నం,అగరాల దేవారెడ్డి, చెంగల్రాయులు,బోస్,శంకర్ యాదవ్, చెంచుమోహన్ యాదవ్,మస్తాన్, వైసిఆర్,పిసిఆర్, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి,మాదవరెడ్డి,అగరాల భాస్కర్ రెడ్డి,రాజయ్య,పాకాల చరణ్,ఒంటి శివారెడ్డి,నిరంజన్,కోటి రెడ్డి,అమాస నాగేశ్వరరావు,మదన్,చంద్రారెడ్డి,అజయ్,నూరి,సాదిక్ భాష,తదితరులు పాల్గొన్నారు.

---

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి బంగారుపాలెం రావడం పట్ల

# రైతులకు మరింత కష్టాలు పెరుగుతాయి

**మండల అధ్యక్షులు ఎన్.పీ.ధరణి నాయుడు.**

**మార్కెట్ చైర్మన్ భాస్కర్**




బంగారుపాలెం జూలై 8. మనం న్యూస్: బంగారుపాళ్యం మండలానికి జూలై 9న మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వస్తున్నారని బంగారుపాలెం మార్కెట్ యార్డ్ మండిల సంఘం అధ్యక్షులు, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ధరణి నాయుడు. చైర్మన్ భాస్కర్.డిమేండు చేసారు. జిల్లాలో ఈ సంవత్సరం ఎన్నడు లేని విధంగా మామిడి పంట ఎక్కువగా రావడంతో ఫ్యాక్టరీ యజమానులు వారి సామర్థ్యం మేరకే మామిడికాయలు కొనుగోలు చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాలోని రైతులు నష్టపోకూడదని అదనంగా రైతులకు నాలుగు రూపాయలు అందిస్తున్నారని మామిడి పంట 80 శాతం అయిపోవడంతో ఎవరిని ఉద్ధరించడానికి జగన్ కార్యక్రమం అని గత నాలుగు రోజులుగా తోతాపూరి మామిడి రేట్లు పెరుగుతున్నాయని జగన్మోహన్ రెడ్డి గురించి మామిడి రేట్లు పెరగలేదని మామిడి రేట్లు పుంజుకొని సమయంలో జగన్మోహన్ రెడ్డి రాక వల్ల రైతులకు నష్టమే గాని లాభం లేదని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మామిడి రైతులను అన్ని విధాల ఆదుకుంటాడని ఆయన తెలిపారు.

అలాగే ర్యాంపుల నిర్వాహకులు సూరి నాయుడు, లోకనాథ నాయుడు లు మాట్లాడుతూ తమకు ర్యాంపులనందు నందు నష్టం వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మామిడి రైతులకు న్యాయం చేయాలని ర్యాంపులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.జగన్మోహన్ రెడ్డి పర్యటన ఎవరికి ఎటువంటి నష్టం కలగకుండా రైతులతో మాట్లాడి నేరుగా వెళ్లాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కోదండ యాదవ్, మండల కార్యదర్శి జనార్దన్ గౌడ్, చక్రధర్ నాయుడు, సూరి నాయుడు, లోకనాథ నాయుడు, భాస్కర్ నాయుడు, బాబు రెడ్డి, మురళి,మడుపోలూరు సూరి, గురు స్వామి, టేకుమంద మణి, తుంబకుప్పం రమేష్, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

---

# గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం లో పరుగులు పెడుతుంది





ఈ రోజు జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారి సూచన మేరకు మండల అధ్యక్షులు రవిల్ల మునిరజా నాయుడు గారి ఆధ్వర్యంలో తొట్టంబేడు మండలం లోని బోనుపల్లి గ్రామములో , సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది.వివిధ సమస్యల మీద నోట్ చేసుకొని మా ఎమ్మెల్యే గారికి తెలియజేయడం జరిగినది అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఎంత మేరకు ప్రభుత్వ కార్యక్రమాలు అందుతున్నాయి ప్రజల నుంచి స్పందన లభించింది,ముఖ్యంగా తల్లికి వందనం ఎన్టీఆర్ భరోసా గ్యాస్ సబ్సిడీ మీద ప్రజలు కుటుంబాలు హర్షాతి రేఖలు వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రావిళ్ళ మునిరాజు నాయుడు,జై చంద్ర నాయుడు గారు, యూనిట్ బాలాజీ రెడ్డి,లెక్కల మురళి నాయుడు గారు, రామా నాయుడు, రాజేంద్ర, బాల చంద్రా, బత్తయ్య,సుబ్రహ్మణ్యం నాయుడు, చంద్రబాబు, రఘు రామయ్య, జగహన్నాధం నాయుడు, రమేష్, ఖాద్దార్, భాస్కర్, కమల్ కుమార్, ఎర్రయ్య, సునీల్, చలపతి, గున్నయ్య, పెంచులయ్య, మోహన్, చెంగామానాయుడు,సచివాలయం సిబ్బంది మరియు అధికారులు తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినందుకు ధన్యవాదములు

---

## ప్రధాన మంత్రి ఉద్యోగ కల్పన కార్యక్రమం కింద అందిన

# దరఖాస్తులను వెంటనే పరిశీలించి అనుమతులు మంజూరు చేయాలి

**పి ఎం విశ్వకర్మ ద్వారా అనుమతులు మంజూరు చేసి లబ్ధిదారులకు శిక్షణ అందించండి**

**పరిశ్రమల స్థాపనకు సింగల్ విండో పద్ధతిలో అనుమతులు మంజూరు వేగవంతం చేయండి:జిల్లా కలెక్టర్**



(చిత్తూరు, జూలై 08 మనం న్యూస్): జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సింగల్ విడో ద్వారా అనుమతులు మంజూరు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్ అద్యక్షతన జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (%ణ×జూజ%) సమావేశం జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. . జిల్లాలో పరిశ్రమల స్థాపన జరిగితే యువతకు పత్యక్ష ఉపాధి లభిస్తుందని, పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు వేగవంతం చేయాలని ఆదేశించారు. యువతకు ఉపాధి కల్పనకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.8.39 కోట్లతో 547 సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ద్వారా ఉత్పత్తులు ప్రారంభించడం జరిగిందని, తద్వారా 1604 మందికి ఉపాధి లభించడం జరిగిందన్నారు. రూ.3494 కోట్లతో 13 పెద్ద మరియు మాధ్యమ, రూ.117 కోట్లతో 38 సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమల స్థాపనకు సింగల్ విండో పద్ధతిలో అనుమతులు మంజూరు చేయడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించినట్లైతే సుమారు 15 వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. ఏప్రిల్ 2025 నుండి ఇప్పటి వరకు సింగల్ డెస్క్ విధానం లో 532 దరఖాస్తులు అందగా అందులో 520 దరఖాస్తులు ఆమోదించడం జరిగిందని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతున్నదని, అందిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి మంజూరు చేయాలని బ్యాంకర్ లకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. నియోజకవర్గ, మండల స్థాయిలో పి ఎం జి ఈ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు జూలై రెండవ వారం నుంచి, గ్రామ వార్డు సచివాలయాలలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్లకు ప్రభుత్వం అమలు చేసే వివిధ యాప్ పైన శిక్షణ తరగతు కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జిఎంను ఆదేశించారు.పిఎం విశ్వకర్మ యోజన కింద 2,131 యూనిట్లకు అనుమతులు మంజూరు చేసి ఇప్పటి వరకు 1,843 మందికి లబ్ధి చేకూర్చి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఎం ఎస్ ఎం ఈ లకు ప్రోత్సాహకాలు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ ద్వారా మే 2025 నుండి జూలై మొదటి వారం వరకు అందిన దరఖస్తులను పరిశీలించి 80 యూనిట్లకు గానూ రూ.2.22 కోట్లు సబ్సిడీ మంజూరుకు సిఫారసు చేయడం జరిగిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్ సర్వే నిర్వహించడం జరుగుతుందని, ఈ సర్వేలో వివిధ సంబంధిత శాఖల ద్వారా లబ్ధిదారులకు అందిన సేవల సంతృప్త స్థాయిని అంచనా వేయడం జరుగుతుందన్నారు.వచ్చే సమావేశంలో కచ్చితంగా డిఆర్డిఏ అధికారులు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారుఈ కార్యక్రమంలో జిఎం ఇండస్ట్రీ సి సూరిబాబు, డిప్యూటీ కమిషన్ ఆఫ్ కమర్షియల్ టాక్స్ శ్రీనివాసరావు, జోనల్ మేనేజర్ %ూూ××జ% వై.వి కే సుబ్బారావు,%ఝుజూజూంఋ% ప్రతినిధి కే మధుసూదన్, ఫుడ్ ప్రాసెస్ అసోసియేషన్ ప్రతినిధి కే గోవర్ధన బాబే తదితరులు పాల్గొన్నారు.

---



## కూటమి ప్రభుత్వం ఏడాది సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమం

కుప్పం జూలై 8 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ కి సంబంధించి161, 162 బూత్ ల పరిధిలో ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు



---

## ఘనంగా మాజీ సీఎం దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు..

**వైసీపీ నియోజకవర్గ నాయకుడు జ్ఞాన జగదీష్ ఆధ్వర్యం**



(చిత్తూరు జూలై 8 న్యూస్.).. స్వర్గీయ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ పుట్టినరోజు సందర్భంగా సంతపేటలో జ్ఞాన జగదీష్ ఆధ్వర్యం లోకేక్ కట్ చేసి ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి.జయంతి వేడుకలు నిర్వహించారు, అనంతరం కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆంధ్ర రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్ గా మార్చి అన్నదాతలకు అండగా నిలిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషించి రాష్ట్రం లో అభివృద్ధి పరుగులు పెట్టించిన ముఖ్యమంత్రి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి పేదలను అక్కున చేర్చుకొని నిరుపేద గుండెల్లో వెలిగిన మహా నాయకుడు అందరికీ సుపరిచితుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు..ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జి విజయానంద రెడ్డి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## కుప్పం రైల్వే సమస్యలపై వినతి



కుప్పం జూలై 8 మనం న్యూస్: కుప్పం రైల్వే సమస్యలపై బెంగళూరు డివిజన్ సౌత్ వెస్ట్రన్ రైల్వే మేనేజర్ చైతన్య కృష్ణను బిజెపి నేతలు కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా బెంగళూరు నుండి కుప్పం మీదుగా విజయవాడకు వందే భారత్ రైలు తో పాటు కుప్పం నుండి బెంగళూరుకు పుష్పుల్ రైలు అదనపు ట్రిప్ పొడిగించాలని వినతి పత్రాన్ని అందించినట్లు బిజెపి కుప్పం ఇంచార్జ్ తులసీనాథ్, వడివేలు, శ్రీధర్ తెలిపారు. బెంగళూరు నుండి కుప్పం మీదుగా చెన్నైకి రాకపోకలు సాగిస్తున్న వందే భారత్ రైలుకు కుప్పంలో స్టాపింగ్ ఇవ్వాలని, బెంగళూరు విశాఖపట్నం వీక్లీ ఎక్స్ప్రెస్ రైలును డైలీ నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అమరావతి రాజధాని కి వెళ్లేందుకు వీలుగా వందే భారత రైలు విజయవాడ వరకు నడపాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తులసి నాథ్ తెలిపారు.

## ఘనంగా వైకాపా మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు హరినాథ్ పుట్టినరోజు వేడుకలు

**తమ సేవా గుణంతో తిరుపతి రుయా ఆసుపత్రిలో**

**అన్నదానం కార్యక్రమ నిర్వహణ**

**హరినాద్ కు వైసీపీ నాయకులు నుంచి వెల్లువెత్తిన అభినందనలు**



చిన్నగొట్టిగల్లు జూలై 8 మనం న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షుడు నక్కా హరినాథ్ పుట్టినరోజు వేడుకలును మంగళవారం ఘనంగా నిర్వహించారు. నక్క హరినాథ్ భాకరాపేట తన స్వగృహంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య తన పుట్టినరోజు వేడుకలును జరుపుకున్నారు. ఈ సందర్భంగా నక్క హరినాథ్ మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకలులో తనకు ఆరాధ దైవంగా ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను స్మరించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మానవులలో మహనీయుడని ఆయన రాష్ట్ర ప్రజలుకు చేసిన అమూల్యమైన సేవలును స్మరణకు తెచ్చారు. హరినాథ్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి,ఎంపీపీ యుగంధర్ రెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సహదేవరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సింహాల మోహన్ సర్పంచ్ సాకిరి భూపాల్, మనోహర్ విజయ్ కుమార్ తమ్మిశెట్టి గురుశంకర్ వీరితో పాటు పలువురు ఆయనకు తమ అభినందనలు తెలిపారు.అనంతరం కేక్ ను కట్ చేసి పలువురికి పంచి పెట్టారు. తనకు అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.తిరుపతి రుయా హాస్పిటల్ నందు 300మందికి పైగా అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టి తమ ఉదారతను చాటుకున్నారు.హరినాథ్ సేవా గుణాన్ని పలువురు అభినందించారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



వెదురుకుప్పం. మనం న్యూస్ జూలై 8 దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం మండలంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా పచ్చికాపల్లంలో కేక్ కట్ చేశారు. వెదురుకుప్పం, డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అదేవిదంగా దేవళంపేట, గంటావారిపల్లె గ్రామాల్లో వైఎస్సార్విగ్రహాలకు పూల మా ల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి. జెడ్పీటీసీ సుకుమార్, మాజీ జెడ్పీటీసీ గోవర్ధన్రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు బట్టే సుబ్రమణ్యం, ఎంపీపీ నాగరాణి, కార్యనిర్వాహక జిల్లా కార్యదర్శి రామయ్య. బూత్కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజి, పంచాయతీ వింగ్ ప్రధాన కార్యదర్శి గోవిందయ్య. నియోజకవర్గ కార్యదర్శి భీమశంకర్రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులుగా చిరంజీవిరెడ్డి, గోవిందన్, కార్యదర్శి బొజ్జారెడ్డి, వాణిజ్య విహభాగం మండల అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నాగరాజు, విద్యా విభాగం అధ్యక్షుడు జగదీశ్రెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు ధనంజయరెడ్డి, ఎంపీటీసీ భాస్కర్, కో-ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్. మాజీ ఎంపీటీసీలు గురవారెడ్డి, రోశిరెడ్డి, మాజీ యువత అధ్యక్షుడు నరేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ పురుషోత్తం, నాయకులు షణ్ముగం రెడ్డి, ఉమాచంద్రారెడ్డి, వెంకటేశ్, పెద్దిరెడ్డి వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**



తిరుపతి కలెక్టరేట్, జూలై 08 (మనం న్యూస్) తిరుపతి జిల్లాలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఒలింపియన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (సాప్) డైరెక్టర్ రజని, సాంఘిక సంక్షేమ అధికారి, బీసీ సంక్షేమ అధికారి ఎన్. శశిధర్, హాకీ కోచ్, ఆంధ్ర హాకీ అసోసియేషన్ మాజీ కార్యదర్శి డిఎస్డిఓ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 6 నుండి 8 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రతిభావంతులైన పిల్లలను గుర్తించి, వారిని ఒకే కేంద్రంగా ఏర్పాటు చేసే స్పోర్ట్స్ అకాడెమీలో ప్రాధాన్యంగా చంద్రగిరిలో ఉంచి, వసతి, బోర్డింగ్ సహా క్రీడా శిక్షణ అందించాలని సూచించారు. ఈ నూతన యాజమాన్య కార్యక్రమానికి అవసరమైన పిల్లల ఎంపిక కోసం, సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ హాస్టళ్ల నుండి పిల్లలను ఎంపిక చేసేందుకు ఆగస్టు 25న మొదటి వారంలో పోటీలు నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు.



## జన నేతకు ఘన నివాళి ఘనంగా జన్మదిన వేడుకలు

మనం న్యూస్ సదుం జూలై 8:చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం బస్టాండ్ ఆవరణంలో మంగళవారం జన నేత దివంగత మాజీ ముఖ్య మంత్రి వై యస్ రాజశేఖర్ రెడ్డి 76 జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈకార్యక్రమం జడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు ఘనంగా జరుపుకొన్నారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ పెద్ది రెడ్డి పాల్గొని జన నేత %ఎం% రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలలో కేక్ కట్ చేసి పలువురికి పంచి పెట్టారు అనంతరం ఆయన మాట్లాడుతూ వైస్సార్ తిరుగులేని నాయకుడుగా పేరుపొంది ప్రజల గుండెల్లో స్థిరస్తాయిగా నిలిచిపోయాడన్నారు ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈకార్యక్రమంలో మండలం కన్వీనర్ రెడ్డెప్ప రెడ్డి, వైస్ ఎంపీపీ ధనవుంజయ రెడ్డి,సయ్యద్ బాషా, శివారెడ్డి, రమేష్ రెడ్డి, అన్నా రెడ్డి, తిమ్మారెడ్డి, ప్రకాష్ రెడ్డి, నారాయణ రెడ్డి, చిన్న రమణ, శంకర, ఇమ్రాన్, ఇర్ఫాన్,షబ్బీర్ సర్పంచ్ లు ఎంపీటీసీ లు,పెద్ద సంఖ్యలో నాయకులు కార్యాకర్తలు, స్థానికులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



పీలేరు జులై 8మనం న్యూస్: పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎం ఆర్ పి ఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోటవెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణం మోడల్ కాలనీ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించి 31వ దినోత్సవ వేడుకలు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి నాయకులు మోడల్ కాలనీ దేవి రెడ్డివెంకటరమణారెడ్డి, మైనార్టీ నాయకులు ఎస్ రహమతుల్లాహాజరై ఎమ్మార్పీఎస్ జండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమంతో పాటు అనే సామాజిక ఉద్యమాలు చెప్పటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు మనీ,ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి ఈపూరి వెంకటరమణ, గండికోట హుస్సేనయ్య, రాచపల్లి వెంకటరమణ, గండికోట రెడ్డి కుమార్, నడిపన్న, తరుణ్, మత్తయి, కిరణ్, రెడ్డప్ప, పవన్, మధు, లక్ష్మణ్, నరేష్,ప్రసాద్, మంజుల ,నాగమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో ఉడిపి అదమారు మఠం పీఠాధిపతిలు శ్రీ విశ్వప్రియ తీర్థ స్వామీజీ, శ్రీ ఈషాప్రియ తీర్థ స్వామీజీ.



తిరుచానూరు, జూలై 08 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఉడిపి అదమారు మఠం పీఠాధిపతిలు శ్రీ విశ్వప్రియ తీర్థ స్వామీజీ, శ్రీ ఈషాప్రియ తీర్థ స్వామీజీ దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ఉడిపి అదమారు మఠం పీఠాధిపతి శ్రీ విశ్వప్రియ తీర్థ స్వామీజీ, శ్రీ ఈషాప్రియ తీర్థ స్వామీజీ కి చిన్న మర్యాదతో ఆలయం వద్ద డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈఓ దేవరాజులు, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ రమేష్, ఇన్స్పెక్టర్లు సుభాస్కర్ నాయుడు, చలపతి, సుబ్బారాయుడు, ఆలయ అర్చకులు బాబు స్వామి, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీ పద్మావతి అమ్మవారి మూలమూర్తిని దర్శనం చేసుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు అమ్మవారి శేష వస్త్రంతో సన్మానించి వేద ఆశీర్వాదం చేశారు. అనంతరం ఆశీర్వాదం మండపంలో అమ్మవారి తీర్థ ప్రసాదాలు ఆలయ అధికారులు అందజేశారు.

## ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం




పలమనేరు జూలై 9 మనం న్యూస్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, పలమనేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ఏబీవీపీ ఆవిర్భావ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. జూనియర్ కాలేజీ నుండి, గుడియాత్తం రోడ్డు వరకు, భరతమాత చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించి, భరతమాతకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అధ్యక్షునిగా, విద్యార్థి సంఘ పూర్వ నాయకుడు మరియు ఇప్పటి పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్ భాస్కర్ అధ్యక్షత వహించి, ప్రసంగించారు.ఆయన మాట్లాడుతూ....దేశానికి 1947 లో స్వాతంత్రం వచ్చిందని, 1949 లోనే పూర్తిస్థాయిలో ఏబీవీపీ స్థాపించడం జరిగిందని, ఇదే కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యాభ్యాసం చేసి, తిరిగి కళాశాలకే ముఖ్యఅతిథిగా రావడం ఆనందంగా ఉందని, విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి ఏబీవీపీ ఉందని, దేశవ్యాప్తంగానే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు ఉన్నాయని, ఈ సందర్భంగా ఎల్ భాస్కర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్ భాస్కర్, మాజీ సైనిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పళని, మాజీ విద్యార్థి సంఘం నాయకులు శరవణ, ఉమామహేశ్వర్, జగన్నాథం, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## భక్త కన్నప్ప కంటి ఆసుపత్రికి కుర్చీలు వితరణ.




శుక్ర బ్రహ్మాశమం భక్త కన్నప్ప కంటి ఆసుపత్రి కి శ్రీకాళహస్తి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పార్ధసారథి కీర్తిశేషులు పసుపులేటి సరస్వతి అమ్మ,రామ్మూర్తి శెట్టిల జ్ఞాపకార్థం కుర్చీలు బహుకరించారు. సోమవారం ఆపరేషన్ జరిగిన 22 మందికి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్ 40 రోజులు పూర్తి చేసుకున్న పేషంట్లకు ఉచిత కళ్లద్దాలు అందజేశారు.కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రెటరీ సుధాకర్, సభ్యులు కంద్రిగ ఉమా, మ్యాగీ క్లారా, ప్రసాద్ , కృష్ణయ్య, శ్యాం ప్రసాద్, ప్రమీల, సూర్య ఆప్టికల్స్ వెంకటరత్నం, హాస్పిటల్ ఆప్తాలజీ మిల్క్ అసిస్టెంట్ జయచంద్రప్ప ,ఆసుపత్రి కో ఆర్డినేటర్ దొరస్వామి,నర్స్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## డా. బత్తయ్య నాయుడు ఆధ్వర్యంలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి.



శ్రీకాళహస్తి, జులై 08,మనం న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శిడాక్టర్. ఎస్. బత్తైయ్య నాయుడు ఆధ్వర్యంలో మాజీ సీఎం వై. ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్కట్చేసి ఘననివాళులర్పించారుకార్యక్రమంలోవడివేలు, జనార్దన్ రెడ్డి, వెంకట ముని, కూలి. రవి, గోపి, శివకుమార్, నాగూర్ అయ్యా, మోహన్, సురేష్, ఆర్ముగం, అశోక్ రెడ్డి, భాష, పుష్ప, వానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి పట్టణంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



శ్రీకాళహస్తి, జులై 08,మనం న్యూస్: పట్టణంలో ని 20, 29వ వార్డుల్లో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.ఇంటింటికి వెళ్లి నేతలు కరపత్రాలు అందించి వారికి ఈ ఏడాదిలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ,పరిశ్రమలు, కార్పొరేషన్లకు కేటాయించిన నిధులు వివరించారు. ప్రజలకు ఏ ఏ సంక్షేమ పథకాలు అందించబోతున్నది వివరాలు తెలియపరచి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధించిన అధికారులకు తెలిపి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 29వ వార్డు లోని అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి పిల్లల హాజరు పట్టిక చూసి వారికి ప్రభుత్వం తరపున ఇచ్చే మెనూ కందిపప్పు, కోడిగుడ్లు , బియ్యమును పరిశీలించి పిల్లలకు సక్రమంగా అందుతున్నాయా అని తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్ క్లస్టర్ గాదిపాకల గోపీనాథ్ మరియు క్లస్టర్ కంటా రమేష్ యూనిట్ ఇన్చార్జి రమేష్ బాబు ప్రతాప్, బూత్ ఇన్చార్జులు మీర్జా, సుమతమ్మ, గోపి, భాస్కర్ గౌడ్, సురేష్, పోలూరు శ్రీనివాస్ రెడ్డి మరియు తెలుగుదేశం నాయకులు చెంచయ్య శివ శేఖర్ రవీంద్రనాయుడు వాసు నాయుడు అరుణ్ , దేవా రెడ్డి గుత్తా విజయ్ కుమార్ కుమార్ చంద్ర పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రి లో ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకున్న బొజ్జల రిషితా రెడ్డి.



శ్రీకాళహస్తి, జులై 08,మనం న్యూస్. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి రిషితా రెడ్డి శ్రీకాళహస్తి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి సాధారణ ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించుకున్నారు.శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవల పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని ప్రజల్లో ఒక నమ్మకం తీసుకురావాలనే సదుద్దేశంతో ఆమె ముందడుగు వేయడం అభినందనీయమని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అభినందనలు తెలిపారు.తాను తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత నమ్మకం, నైతిక ధైర్యం పెరిగే అవకాశం ఉందన్నారు.

## సత్యవేడు పారిశ్రామికవాడకు శ్రీసిటీతో పునాదివేసిన ఘనత వైయస్ఆర్ దే.

### వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నూకతోటి రాజేష్



సత్యవేడు, జులై 08,మనం న్యూస్: సత్యవేడు శ్రీసిటీ ద్వారా పారిశ్రామికవాడకు పునాది వేసిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దని సత్యవేడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ నూకతోటి రాజేష్ గుర్తు చేశారు.మంగళవారం పట్టణంలోని వైయస్ విగ్రహం వద్ద వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా చంద్రశేఖర్ రెడ్డి,బిరేంద్ర వర్మ,బాలాజీ రెడ్డి,నిరంజన్ రెడ్డి,బెల్ట్ రమేష్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూకతోటి రాజేష్ మాట్లాడుతూ వైయస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలు పేద ప్రజల గుండెల్లోస్థిరస్థాయిగానిలిచిపోయారన్నారు.పైగా పేద ప్రజల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్టు ఆయన తెలిపారు. అమలు చేసిన పథకాలను ప్రజల మధ్యలోకి తీసుకెళ్లిప్రచారంచేయలేకపోయామన్నారు.ఇకపై పార్టీ ఆదేనుసారం సమన్వయంతో ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు.అంత మునుపు నూక తోటి రాజేష్ నాయకులతో కలిసి దివంగత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని పార్టీ శ్రేణుల మధ్య కేకునుకట్ చేశారు.అన్నదానంచేశారు.కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు శ్యాం ప్రసాద్, మస్తానమ్మ,ఎంపీటీసీ బాలయ్య,సర్పంచ్ శేఖర్,గోవిందస్వామి,శ్రీనివాసులు రెడ్డి, శ్రీరాములు రెడ్డి,ఎంపీ రవి,గురునాథం,శ్రీధర్ రెడ్డి,టెంకాయల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాల ట్యాంకర్ ను ఢీ కొట్టిన కారు.

### ఇద్దరు మృతి ఒకరికి గాయాలు.



చంద్రగిరి జూలై 8 మనం న్యూస్ : పూతలపట్టు నాయుడుపేట జాతీయ హైవే తొండవాడ శ్లోక హై స్కూల్ సమీపంలో పాల ట్యాంకరును ఢీకొట్టిన కారు ప్రమాదం జరిగింది. బుధవారం విజయవాడ నుంచి తిరుమల దర్శనం అనంతరం అరుణాచలం దర్శించుకుని తిరిగి విజయవాడ వెళ్లే క్రమం లో ఈ ప్రమాదం జరిగిందని వెల్లడించారు. కారులో ప్రయాణిస్తున్న పద్మావతి (38), జస్వంత్ సాయి (21) మృతి చెందారు. హేమలత (51) తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటన స్థలానికి చంద్రగిరి పోలీసులు చేరుకుని 108 ద్వారా తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. మృతులు గాయపడిన వారు విజయవాడ అర్బన్ చిట్టినగర్ పెనుబాక వారి వీధికి చెందినవారుగా పోలీసులు గుర్తించారు. చంద్రగిరి ఇంచార్జ్ సిఐ ఇమ్రాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధిద్దాం: ఎంపీడీఓ గిడ్డయ్య

### పంచాయతీ పురోగతి సూచిక కార్యక్రమం లో అధికారులు



చిన్నగొట్టిగల్లు జూలై 8మనం న్యూస్: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధిద్దాం అని ఎంపీడీఓ గిడ్డయ్య పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీఓ గిడ్డయ్య ఆధ్వర్యంలో పంచాయతీ పురోగతి సూచిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గిడ్డయ్య మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో 2022-23 నాటికి, దేశంలోని గ్రామ పంచాయతీలు సాధించిన పురోగతి ఆధారంగా కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ 2025, ఏప్రిల్ 8న 'పంచాయతీ పురోగతి సూచిక'ను విడుదల చేసిందన్నారు . పేదరిక నిర్మూలన, పంచాయతీలలో జీవనోపాధుల పెంపు, ఆరోగ్యం, చిన్నారులకు అనుకూలమైన సౌకర్యాల కల్పన, తాగునీరు..పారిశుద్ధ్యం..పచ్చదనం, మౌలిక వసతుల్లో స్వావలంబన, సామాజిక భద్రత, సుపరిపాలన, మహిళలకు అనుకూలమైన విధానాలు అనే తొమ్మిది కొలమానాల ఆధారంగా పంచాయతీల పనితీరును మదింపు చేశారన్నారు.ఈ లక్ష్యాలను సాధించి పంచాయతీ ల సమగ్రాభివృద్ధికి తోడ్పాటునందించాలని ఆయా శాఖల కార్యదర్శులు ను ఆదేశించారు.ఈ కార్యక్రమం ఈఓపిఆర్ డి సోమశేఖర్ రెడ్డి,సెక్రటరీ లు రామ్ మోహన్, గిరిబాబు,డిజిటల్ అసిస్టెంట్ వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



కురబలకోట, జులై 8, మనం న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైయస్సార్ సుపరిపాలన అందించి జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్ఆర్సిపి నాయకులు కొని యాడారు. మంగళవారం చిన్నతట్టివారి పల్లి వద్ద ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. వైయస్సార్ మకుటము లేని మహారాజుల వెలిగాడన్నారు. ఆయన లేని లోటు ఎప్పటికీ తీరనిద న్నారు. ఈ కార్యక్రమంలో బైసాని చంద్రశేఖర్ రెడ్డి, జి మధుసూదన్ రెడ్డి, ఎంపిపి భూదేవి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, సర్పంచులు పోరెడ్డి విశ్వా రెడ్డి, ఆర్కే కృష్ణారెడ్డి, సోమిరెడ్డి, ఈశ్వర్, వైఎస్సార్సీపి నియోజకవర్గ యూత్ వింగ్ అధ్యక్షులు కోళ్ల వాసుదేవ రెడ్డి, మోహన్, నక్కా రమాదేవి, రమేష్ రెడ్డి, మొలక పద్మనాభరెడ్డి, భాస్కర్ రెడ్డి, పజులు, రాజశేఖర్ రెడ్డి, అర్జున్ రెడ్డి, ముత్ర దామోదర్ రెడ్డి, రెడ్డి కుమారి, రాజశేఖర్, విశ్వనాథ్ రెడ్డి, బండపల్లి కృష్ణారెడ్డి, గోపీనాథ్ రెడ్డి, మరిమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వెంకట్ నరుసు, నాగేశ్వర్ రెడ్డి, శెట్టి భాను ప్రకాష్, కోటిరెడ్డి, సుబ్బారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రవీంద్ర రెడ్డి,శంకర్, వెంకటరమణ, గోపాలకృష్ణ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## బోయకొండ గంగమ్మ దర్శించుకున్న రామోజీ గౌడ



చౌడేపల్లి జూలై 8 మనం న్యూస్: శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మను బెంగళూరుకు చెందిన రామోజీ గౌడ తన కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు కమిషనర్ ఏకాంబరం వారిని ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు రామోజీ గౌడ ఆయన సతీమణి మంజులలు రూ 25 వేలు మదనపల్లి మాధవరెడ్డి రాధా రాణి రూ 10 వేలు ఆలయంలో జరుగుతున్న అన్నదాన వినియోగానికి విరాళంగా అందించారు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి పవిత్ర తీర్థ ప్రసాదాలనుంచారు ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు

## సంక్షేమ పథకాల సృష్టికర్త వైయస్సార్





చౌడేపల్లి జూలై 8 మనం న్యూస్: ప్రజా పాలన తెలిసిన వ్యక్తిగా సంక్షేమ పథకాల సృష్టికర్తగా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి చరిత్ర ఎక్కారని పలువురు వైసిపి నాయకులు అన్నారు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ లో ఆయన విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు విగ్రహానికి పూలమాలవేసి భారీ కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు రాష్ట్ర ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధిని సైతం ప్రపంచ దేశాలు కొనియాడేలా పాలించి చూపిన ఘనత దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డికి దక్కిందన్నారు అనంతరం ఆయన సేవలను గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ్పిటిసి దామోదర్ రాజు మండల అధ్యక్షుడు నాగభూషణం రెడ్డి ఎంపీపీ గాజుల రామ్మూర్తి ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్ సుధాకర్ రెడ్డి వైకాపా విద్యార్థి విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ మండల కార్యదర్శి టానాదర్ నాగరాజా మాజీ మండల అధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు రుక్మిణమ్మ బోయకొండ మాజీ చైర్మన్ మిద్దె సత్యనారాయణ తొండ శ్రీరాములు హరీష్ రాయల్ పవన్ రాయల్ రవిచంద్ర రెడ్డి సర్పంచులు శ్రీరాం భరత్ వరుణ్ ఓబుల్ రెడ్డి వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ ఉద్యోగస్తుల అసోసియేషన్ సంఘ కార్యదర్శిగా దేవానంద్



చౌడేపల్లి జూలై 8 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఉద్యోగస్తుల అసోసియేషన్ సంఘ కార్యనిర్వహణ కార్యదర్శిగా చౌడేపల్లి కి చెందిన రేగంటి దేవానంద నియమితులయ్యారు ఈమెర కు రాష్ట్ర అధ్యక్షుడు ధర్మయ్య ఉత్తర్వులు జారీ చేసినట్లు దేవానంద్ తెలిపారు రాష్ట్ర జిల్లా మండల కేంద్రాల్లో ఎస్సీ ఉద్యోగస్తులు పడుతున్న అవస్థలను సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వారి సమస్యలను అయ కార్యాలయాల్లో ఉన్నతాధికారులతో సంప్రదించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన రేగంటి దేవానంద్ తెలిపారు ఏవైనా ఇబ్బందులు, సమస్య లు ఉంటే నేరుగా 9494066006 నెంబర్కు తెలియజేయాలని ఆయన కోరారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో 'గ్రీన్ ఇండియా మిషన్' కార్యక్రమం వేడుకలు - పచ్చదనం... పరిశుభ్రత




శ్రీకాళహస్ తి జూలై 8 మనం న్యూస్: మానవ కోటికి జీవనాధారమైన పంచ భూతాలను కాపాడ వలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇందులో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎ.రూపాదేవి గారు మాట్లాడుతూ మానవ జీవితానికి నిత్యవసరాలైనటువంటి స్వచ్ఛమైన గాలి, ఆహారం అందించే చెట్లను కాపాడుకోవడం మన బాధ్యత అని, అందులో భాగంగా ఈ గ్రీన్ ఇండియా మిషన్ ను 15 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని తెలిపి ముఖ్యఅతిథిగా విచ్చేసిన %వీజుా% భువనేశ్వరి గారికి ధన్యవాదాలు తెలిపారు . ఎ.జి.యం సురేష్ గారు మాట్లాడుతూ మన అవసరాల కోసం చెట్లను నరికివేస్తే ఆ స్థానంలో నాలుగు మొక్కలను నాటాలని మరియు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడం విద్యార్థుల బాధ్యత అని తెలిపారు. ప్రస్తుతం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శ్రీ కాళహస్తి స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీ చైతన్య విద్యార్థులు ర్యాలీ నిర్వహించి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు మానవహారాన్ని చేశారు. ఈ కార్యక్రమం లో కోఆర్డినేటర్ లు బాలాజీ మరియు లావణ్య, డీన్ త్రివేణి, ఇంచార్జ్ లు కల్పన, శ్రీహరి, ఎ.ఓ. సురేష్ మరియు పి.ఈ.టి మేఘన పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో వేడుకగా రొట్టెల పండుగ.



శ్రీకాళహస్తి, జులై 08,మనం న్యూస్. పట్టణంలోని పానగల్ జంలేష ఫిర్ దర్గాలో భక్తిశ్రద్ధలతో మంగళవారం రొట్టెల పండగను నిర్వహించారు. ముందుగా ఇమామ్ హుస్సేన్ పీర్లు జండా కు ప్రత్యేక పూజలు చేసి అనంతరం రొట్టెల పండగను నిర్వహించారు.ఈ రొట్టెల పండగలో వారి వారి కోరికలు అనగా చదువుల రోట్టి ,ఆరోగ్య రోటి , ఉద్యోగ రోట్టి, పిల్లలేని వారి పిల్లలు కావాల్సింది రొట్టి మొదలైన వాటిని ఒకరికొకరు ఆప్యాయంతో రొట్టెలు పంచుకున్నారు. ఇలా చేయడం వల్ల వారరు అనుకున్న కోరికలు తీరుతాయని ఒక నమ్మకం.

మనం

Follow : @Manamnews

బుధవారం 9, జూలై 2025

# ఘనంగా మాజీముఖ్య మంత్రి డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



రామసముద్రం,జులై 8 మనం న్యూస్:రామసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ నందు మంగళవారం వైసీపీ మండలం పార్టీ అధ్యక్షులు కేశవరెడ్డి ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్. రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వైస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు కేశవరెడ్డి, ఎంపిపి కుసుమ కుమారి, జడ్పీటీసీ రామచంద్రారెడ్డి వైసీపీ స్టేట్ బిసి నాయకులు గెవన్న,వైస్ ఎంపిపి రమణారెడ్డి, వైసీపీ బిసి నియోజకవర్గం నాయకులు దొడ్డి పల్లె ఆనంద,సదుం రవీంద్రనాథ్ మాట్లాడుతూ భారత దేశం లోనే గొప్ప నాయకుల్లో ఒకరని ఆరోగ్యశ్రీ 108,ఫీజు రియాంబర్స్మెంట్ పథకాలు ప్రవేశ పెట్టి చతురార్తుడు అయ్యారు రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.ఆయన సేవలు మరువలేనివి ప్రజలకు చేసిన మంచి పనులు రైతులకు అభివృద్ధి పనులు కానీ ఎవరూ మరిచిపోలేనివి అని తెలియజేసారు.ఇలాంటి అభివృద్ధి పనులు ఎన్నో చేశారు కాబట్టి ప్రజలు రాజశేఖర్ రెడ్డి ని మరిచిపోరన్నారు

ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు బాస్కర్ గౌడ్, మినికి సుబ్బారెడ్డి, సుజ్ఞాన మూర్తి, శుభాష్,ఎంపిటీసీ రెడ్డెప్ప,రాధారెడ్డి,సి హెచ్ ప్రకాష్,దర్శన్ గౌడ్,ఉదయ్ శంకర్ రెడ్డి వైసీపీ మండలం బిసి అధ్యక్షులు రెడ్డివీరేగౌడ్,వైసీపీ మండలయువత సెక్రటరీ బాలాజీ,వైసీపీ మండలం మైనారిటీ అధ్యక్షులు సర్దార్ బాషా,మహబూబ్ బాషా, కేసీ పల్లె ఈశ్వర్ రెడ్డి,షాంషీర్, జీకే చంద్ర, ఎల్ ఐ సి శ్రీనివాస్, ఎస్సి సెల్ కృష్ణప్ప,కొమ్ము నారాయణస్వామి, నాగప్ప, రాజన్న వైసీపీ ఎస్సి సెల్ శివ, మాజీ మాలమహానాడు అధ్యక్షులు అంబరీష్ చంద్రశేఖర్,దొరబాబు ఎంపిటీసీ మస్తాన్, ఉపసర్పంచ్ టపాల మస్తాన్, అమూల్ డైరీ విజయ్, విజయ్ రాజు ఈశ్వర్ రెడ్డి,నరసాపురం రమణ ఉపసర్పంచ్ రమేష్, సి హెచ్ మంజునాథ్ కృష్ణమూర్తి,హరిప్రసాద్ నాయుడు, మినికి నాగరాజ,కేశవ, జబీ, సర్పంచులు , ఎంపీటీసీలు, వైస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.జయంతి వేడుకలకు విచ్చేసిన అభిమానులకు నాయకులకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మండల వైసీపీ అధ్యక్షులు కేశవరెడ్డి, మండలం వైసీపీ నాయకులు.

# రాందేవ్ బాబా రాకతో హార్సిలీ హిల్స్ కాస్త కాస్టలీ హిల్స్ గా మారుతుంది

**ఆహ్లాదకరమైన హర్సిలీ హిల్స్ ను దొంగ సన్యాసికి ఇచ్చి నాశనం చేస్తారా..నారాయణ**

**ప్రకృతి అందాలను ప్రజలకు దూరం చేయద్దు**

**నకిలీ మందులు అమ్మే రాందేవ్ బాబాకు అసలు ఇవ్వద్దు**

**అన్నమయ్య జిల్లా ఎస్పీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు ఇచ్చారా ,**

**హార్సీహిల్స్ దొంగల పాలు కాకుండా పోరాటాలు ఉధృతం చేస్తాం**

**హర్సీ హిల్స్ ను సందర్శించిన సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ**



మదనపల్లె, జూలై 8,మనం న్యూస్: ఆహ్లాదకర మైన హార్సీ హిల్స్ ను దొంగ సన్యాసికి ఇచ్చి ప్రకృతి అందాలను ప్రజలకు దూరం చేయద్దు అని మంగళవారం సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ హార్సి హిల్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కే నారాయణ మాట్లాడుతూ ఆంధ్ర ఊటీగా పేరు ఉన్న అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం లోని హార్సీ హిల్స్ ను నకిలీ మందులు అమ్ముకునే రాందేవ్ బాబాకు అప్పగించాలనుకోవడం చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. 165 సంవత్సరాల క్రితం హార్సి హిల్స్ అనేది ఉమ్మడి కడప జిల్లా కలెక్టర్గా ఉన్నటువంటి హార్సి కనుగొన్నారని ఈ హార్సీ హిల్స్ తిరుమల కొండ కంటే చాలా ఎత్తైన సౌందర్యమైన ప్రదేశమని ఇది టూరిస్ట్ ప్లేస్ గా మార్చడానికి ఆర్ సి అనే కలెక్టర్ మంచి పని చేశారు అని బాగా డెవలప్ చేస్తే ఊటి కంటే బాగుంటుందని మంచి ఎండాకాలంలో కూడా బాగా చలిగా ఉన్న ప్రదేశం అలాంటి అందమైన ప్రదేశాన్ని టూరిజంగా అభివృద్ధి చేస్తే చాలా బాగుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు" కమ్యూనిజం లేదు సోషలిజం లేదు టూరిజం ఒకటే అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నేను టూరిజం పైన కూడా నమ్మకం కోల్పోయావా దీనిని ఎందుకు డెవలప్ చేయడం లేదు చంద్రబాబు అని ప్రశ్నించారు. రాందేవ్ బాబా సన్యాసి కాదని సన్యాసి ముసుగులో కార్పొరేట్ వ్యాపారవేత్తని ఆయన అన్నారు అలాంటి వ్యక్తికి ఇలాంటి ఆహ్లాదకరమైనటువంటి ప్రకృతి అందాలను అప్పజెప్పడం అంటే వినాశకరానికి నాంది పలకడమేనని అలాంటి చర్యలను వెంటనే మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి హితువు పలికారు. రాందేవ్ బాబా కార్పొరేట్ సంస్థలకు సమానంగా ఎదిగాడని అతను నకిలీ దొంగ కపట బాబా అని అన్నారు. ఈ హార్సీ హిల్స్ చూడడానికి రాందేవ్ బాబా వస్తే మదనపల్లె మొత్తం ట్రాఫిక్ మూసేశారని ఇక్కడ కూడా చిన్న చిన్న వ్యాపారస్తులు హోటల్లో అన్ని మూసి వేయడం ఇక్కడ ఉన్న వారందరినీ తరిమేశారని ఇంకా ఇక్కడే అతనికి ఇస్తే సామాన్య ప్రజలకు స్థానం ఉండదని హార్సీ హిల్స్ అనేది కాస్ట్లీ హిల్స్ గా మారుతుందని రాందేవ్ బాబా కు ఐఏఎస్ ఐపీఎస్ లు అతని వెంట వచ్చి ఊడిగం చేయడం ఏమిటని రాందేవ్ బాబా ఏమన్నా దేశ ప్రధాని లేక రాష్ట్ర ముఖ్యమంత్రి వారు వచ్చిన అధికారులు అంత శ్రద్ధ తీసుకునే వారు కాదు కానీ ఒక దొంగ బాబా వస్తే అంత మర్యాదలు ఎందుకు చేశారు అని ఆయన ప్రశ్నించారు. రాందేవ్ బాబాకు హర్సీ హిల్స్ ఇస్తే అది అసాంఘిక కార్యక్రమాలకు వేదికగా మారుతుందని ఇప్పటికే దేశంలో అనేక నకిలీ దొంగ బాబాలను చూస్తున్నామని కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి కి అందాచందాలు కలిగినటువంటి సహజ సిద్ధ ప్రకృతిని ధ్వంసం చేయకుండా టూరిజం అభివృద్ధి చేయమని మీకు అంతగా ఇవ్వాలనుకుంటే జిడ్డు కృష్ణమూర్తి లాంటి సంస్థలకు ఇచ్చి మరింత అభివృద్ధి చేయమని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. రాందేవ్ బాబాకు ఇవ్వాలని మీరు అనుకుంటే మరింత ఉద్యమాలు ఉధృతం చేస్తామని సహజ సంపదను కాపాడుకోవడానికి మా పోరాటం ఆగదని ఆయన హెచ్చరించారు. అలాగే రాందేవ్ బాబా వచ్చిన మరుసటి రోజు బుద్ధుని విగ్రహ తల నరకడం చాలా దురదృష్టకరమని దాని నిరసిస్తూ ప్రజా సంఘాలు నిరసన తెలిపితే ఈ అన్నమయ్య జిల్లా ఎస్పీ నిరసన తెలుపకూడదని నాన్ బెయిల్బుల్ కేసులో నమోదు చేయడం దురదృష్టకరమని అన్నమయ్య జిల్లా ఎస్పీకి ఐపీఎస్ సూత్రాలు కాకుండా ఎస్పి సూత్రాలు ఏమన్నా ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు. ఏదన్నా ఈ జిల్లాలో నిరసన తెలపాలంటే ఆధార్ కార్డులు సమర్పించాలనడం ఇది ప్రపంచంలో ఎక్కడా లేని చట్టాన్ని అన్నమయ్య జిల్లా ఎస్పీ తీసుకొచ్చారా? ఈ ఎస్పీ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో లేదా హోం మంత్రి శాఖ ఆధ్వర్యంలో లేదా అని. ఆయనకు ఏమన్నా ప్రత్యేక అధికారాలు ఇచ్చారా అని నారాయణ ప్రశ్నించారు. ఈ ఎస్పీ పైన రాష్ట్రప్రభుత్వం హోం మంత్రి ఆలోచన చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయకుండా ప్రజా హక్కులను రాజ్యాంగాన్ని కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు, శివారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు సహాయ కార్యదర్శి పి మహేష్ కార్యవర్గ సభ్యులు తోపు క్రిష్టప్ప, సాంబ, మురళి, మనోహర్ రెడ్డి, పాల్గొన్నారు

## గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం

# ఇన్చార్జి కృప లక్ష్మి పై అక్రమ కేసులు దారుణం

**పేదల పక్షాన పోరాటం సాగిస్తా!.. " కేసులకు భయపడే ప్రసక్తే లేదు!**

**గంగాధర నెల్లూరు వైసీపీ సమన్వయకర్త కృపా లక్ష్మి**



వెదురు కుప్పం:మనం న్యూస్ జూలై 8: కూటమి ప్రభుత్వం తనపై కక్షపూరితంగా కేసు నమోదు చేసిందని గంగాధర నెల్లూరు వైసీపీ సమన్వయకర్త కృపా లక్ష్మి సోమవారం ఆరోపించారు. గంగాధరనెల్లూరు మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు జరపకుండా ప్రజలను మోసగించిన వైనంపై తాను పార్టీ అధిష్టానం మేరకు నిరసన వ్యక్తపరుస్తున్నానే తప్ప ఎవరిపైనా వ్యక్తిగత విమర్శలు తాను చేయలేదన్నారు. పేద ప్రజల పక్షాన తాను పోరాటం చేస్తున్నానని కూటమి ప్రభుత్వం అన్యాయంగా అక్రమంగా తనపై కేసులు నమోదు చేసిన తాను భయపడేప్రసక్తే లేదన్నారు. మా పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు జరిపారని ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అలాంటి పరిస్థితులు లేవన్నారు. తాను ఇంస్టాగ్రామ్ లో ఉప ముఖ్యమంత్రి పై ఆరోపణలు చేసినట్లు కేసు నమోదు చేశారని అందులో తన ప్రమేయం లేదన్నారు. తనకు ఇన్స్టాగ్రామే లేదని ఎవరో ఫేక్ ఇంస్టాగ్రామ్ ఏర్పాటు చేసి పోలీసులను తప్పు ద్రోవ పట్టించారని, దీనిపై పోలీసుల సమగ్రవిచారణ చేపట్టకుండా ఏకప క్షంగా వ్యవహరిస్తూ తనపై అక్రమ కేసులు నమోదు చేయ డం ప్రజలు గమనించాలన్నారు. మా పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి గంగాధర నెల్లూరు నియమించినప్పటి నుండి పార్టీ ఆదేశాల మేరకు బాధ్యతగా కార్యక్రమాలు చేపడుతున్నానని వ్యక్తిగత ఆరోపణలు చేయడం తన అభిమతం కాదన్నారు. కార్యక్రమంలో గంగాధర నెల్లూరు మండల కన్వీనర్ వెంకటరెడ్డి, మాజీ రాష్ట్ర గ్రీన్ అండ్ బ్యూటీఫికేసన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, ఎస్ఆర్ పురం మండల కన్వీనర్ మనీ, సర్పంచ్ కుప్పయ్య, జీడి నెల్లూరు నియోజకవర్గ యూత్ కన్వీనర్ కిషోర్, ఏకాంబరం. సర్పంచ్ సుబ్రహ్మణ్యం, వైసిపి కి చెందిన పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న యువకుడు..

**సేవే భాగ్యం... మూగజీవాలకు అన్ని తానైన లక్ష్మణ్....**



రేణిగుంట: జూలై 8, మనం న్యూస్ ప్రతినిధి:రేణిగుంట గుంటకట్ట ప్రాంగణంలో నిత్యం రోడ్లపై పశుగ్రాసం కోసం ఆవులు ఎద్దులు పట్టణ పురవీధుల్లో దర్శనమిస్తూ ఉంటాయి. అయితే ద్విచక్ర వాహనదారులు అతివేగంతో ఆవులను ఢీకొనడంతో అవి గాయాల పాలై నడవలేని స్థితిలో ఉంటున్నాయి. వీధుల్లో పానీపూరి మరియు చెత్త కుప్పల వద్ద ప్లాస్టిక్ కవర్లను, అట్ట ప్లేట్లను తింటూ అనారోగ్యం పాలై వివిధ రకాల రోగాలకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఒక ఆవు నడవలేని స్థితిలో గిట్టలు పెరిగిపోయి రోడ్డుపై పడి ఉన్న దానిని పట్టణానికి చెందిన లక్ష్మణ్ అనే యువకుడు గుర్తించి వెంటనే వాటికి ఉన్న గిట్టలను తొలగించి సురక్షితంగా ఆవుకు చికిత్స చేయించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తన వంతు బాధ్యతగా వ్యవహరించి నోరులేని మూగ జీవులను పరిరక్షించడం యువత లక్ష్యమని లక్ష్మణ్ ఈ సందర్భంగా వెల్లడించారు.వీధుల్లో ఆవుల యజమానులు విచ్చలవిడిగా వీధులలో వదిలివేసి బాధ్యతను మరిచిన వైనం స్పష్టంగా కనబడుతూ ఉందని అన్నారు. కొన్ని ఆవులను రాత్రిపూట కళేబరాలకు తరలిస్తున్నారని తన ఆవేదనను వ్యక్తం చేశారు. పశు వైద్య అధికారులు వీధులలో పర్యవేక్షించి పట్టించుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో , రోహిత్ వినూత్ నగేష్, గణేష్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప ప్రజా నాయకుడు, జన హృదయ నేత,

# వైఎస్ రాజశేఖరరెడ్డిని భగవంతునితో సమానంగా ఆరాధిస్తాం ..





మదనపల్లె జూలై 8,మనం న్యూస్: 76 వ జయంతి సందర్భంగా మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మదనపల్లెలో ఘనంగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలుతట్టివారిపల్లి వద్ద వైయస్ విగ్రహానికి పూలమాలలు, నివాళిజిల్లా హాస్పిటల్ లో రక్తదానందివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని ప్రపంచంలోని తెలుగు ప్రజలు భగవంతునితో సమానంగా ఆరాధిస్తారని, మాటతప్పని మడమతిప్పని గొప్ప ప్రజానాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ అన్నారు. మంగళవారం మదనపల్లె పట్టణంలో సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని తట్టివారిపల్లి వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, ఎపి ఎండిసి మాజీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం, తట్టి శ్రీనివాసులు రెడ్డి, జింక చలపతి, ఎస్ఎ కరీముల్లా, కౌన్సిలర్లు, సర్పంచులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ గొప్ప రాజకీయ దురంధరుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రమాణస్వీకారం చేయగానే రైతు సంక్షేమానికి ఉచిత కరెంటు దస్త్రంపై తొలి సంతకం చేసిన మహా నాయకుడని కొనియాడారు. పల్లెలకు వైద్యాన్ని చేరువచేసి ప్రజల ప్రాణాలను రక్షించిన గొప్ప నాయకుడు అతను అని పేర్కొన్నారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా మేలైన వైద్యాన్ని అందించిన ఘనత ఆయనదని కొనియాడారు. వైయస్ పాలనలో పేద ప్రజలు అడిగిన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు లభించాయని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల అమలుతీరులోనాటి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలన మార్కు మరి ఎవరికి సాధ్యం కాదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లా అండ్ ఆర్డర్ సమస్య లకు వైసీపీ నాయకులే బాధ్యులు: షేక్ షేవలి



మనం న్యూస్ సదుం జూలై 8 :వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తితే వైసీపీ నాయకులు కార్యకర్తలు దే పూర్తి బాధ్యత అని సదుం ఎస్సై షేక్ షావల్లి తెలిపారు .మంగళవారం రాత్రి ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బంగారుపాల్యం పర్యటనకు సదుం మండలం నుంచి ముఖ్యమైన నాయకులు మాత్రమే వెళ్లాలని చెప్పారు. బస్సులు లారీలు, కార్లు ద్విచక్ర వాహనాల్లో వెళితే ఎక్కడికి అక్కడ ఆపివేస్తామని అనుమతి లేదని చెప్పారు. అధిక సంఖ్యలో జనాలు వెళ్లి సమస్యలు సృష్టించవద్దని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# సీల్డ్ టెండర్లు, బహిరంగ వేలం వాయిదా.



తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జూలై 9న నిర్వహించాల్సిన వినాయక సాగర్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, దుకాణాల వేలం ను అనివార్య కారణాల వలన వాయిదా వేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని 1) వినాయక సాగర్ పార్కు నందు ప్రవేశ రుసుము వసూలు మరియు పార్కింగ్ రుసుము వసూలు చేసుకొనే హక్కులు కొరకు, 2) వినాయక సాగర్ పార్కులోని గేమ్ జోన్ నిర్వహణకు, 3) కరకంబాడి మెయిన్ రోడ్డులో బొంతాలమ్మ గుడి వద్ద గల షాపింగ్ కాంప్లెక్స్ లోని రెండవ అంతస్తు ప్రస్తుతము ఉన్న యధాస్థితిలో మరియు 4) ఇందిరా మైదానము లో గల స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు క్రీడాకారుల నుండి నెలసరి రుసుములు వసూలు చేసుకొనే హక్కు కొరకు సీల్డ్ టెండర్లు, బహిరంగ వేలం ను జూలై 9వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించాల్సి ఉంది. అయితే కొన్ని అనివార్య కారణముల వలన వేలం ను వాయిదా వేస్తున్నామని తెలిపారు. తదుపరి సీల్డ్ టెండరు, బహిరంగ వేలం తేదీలను త్వరలో తెలియజేస్తామని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# మదనపల్లి సబ్ కలెక్టరేట్ ఫైళ్ల దగ్ధం కేసులో మాజీ ఆర్డీవో మురళి అరెస్ట్



మదనపల్లె, జూలై 8,మనం న్యూస్: మదనపల్లె సబ్ కలెక్టరేట్ ఫైళ్ల దగ్ధం కేసులో మాజీ ఆర్డిఓ మురళిని మంగళవారం తిరుపతి లో సిఐడి అధికారులు అరెస్టు చేశారు. సిఐడి డీఎస్పీ వేణుగోపాల్ కథనం మేరకు.. అన్నమయ్య జిల్లా, మదనపల్లి కలెక్టరేట్లో.. గత ఏడాది జులై 21 రాత్రి ఫైళ్ల దగ్ధం పాఠకులకు విధితమే అన్నారు. ఈ కేసులో ఇప్పటికే సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజ, మాధవ రెడ్డిలను అరెస్టు చేయగా, ఇప్పుడు మాజీ ఆర్డీఓ మురళిని తిరుపతి కె ఆర్ నగర్లో సిఐడి అధికారులు అరెస్టు చేశారు.

# జిల్లాలో ఆపరేషన్ సేఫ్ క్యాంపస్..





రాయచోటి జూలై 8 మనం న్యూస్: కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, కళాశాలల సమీపంలో ఉన్న షాపులలో పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన అన్నమయ్య జిల్లా పోలీసు వారు మరియు ఈగల్ టీంలు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వుల మేరకు , కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ సూచనలతో అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు "ఆపరేషన్ సేఫ్ క్యాంపస్" లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని పాఠశాలలు, కళాశాలలకు 100 గజాల సమీప దూరంలో ఉన్న షాపులు, దుకాణాలలో పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలు మరియు ఇతర నిషేధిత మత్తు పదార్థాల అమ్మకాలపై, స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రతి దుకాణంలో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. అనుమతులకు వ్యతిరేకంగా విక్రయాలు నిర్వహిస్తే.. పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలను కాట్ పా యాక్ట్ ప్రకారం సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ... ఈ సోదాలు నిరంతరం కొనసాగుతాయని, యువతను పాడు చేసే మత్తు పదార్థాలు, పొగాకు ఉత్పత్తుల నిల్వలు కలిగి ఉన్న, అక్రమంగా వాటిని విక్రయాలు జరిపిన ఏ మాత్రం ఉపేక్షించేది లేదని, అటువంటి షాపు యజమానులపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో జిల్లా సబ్ డివిజన్ డిఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఈగల్ టీం అధికారులు, ఇతర పోలీసు అధికారులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కరెంటు షాక్ తో వైసిపి కార్యకర్త మృతి

**కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్**



మదనపల్లె, జూలై 8,మనం న్యూస్: మదనపల్లె టౌన్ 5 వ వార్డుకు చెందిన ఖాజా విద్యుత్ షాక్ తో మృతి చెందారు. విషయం తెలుసుకుని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ జిల్లా హాస్పిటల్ మార్చురి వద్ద ఖాజా భౌతికకాయానికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా వుంటామని భరోసా ఇచ్చారు. నిస్సార్ అహమ్మద్ తోపాటు రామసముద్రం మండల కన్వీనర్ కేశవరెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ మల్లికార్జున, యూనస్, మహేష్, శ్రీకాంత్, చిన్నా, చరణ్, సాదిక్, జబీవుల్లా, అబ్దుల్లా, యాసిన్, నసీర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సేవలో చెన్నై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కె.ఆర్. శ్రీరామ్



తిరుచానూరు, జూలై 08 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని చెన్నై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కె.ఆర్. శ్రీరామ్ మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఆలయ సూపరింటెండెంట్ ప్రసాద్, తిరుపతి జిల్లా న్యాయమూర్తి కోటేశ్వరరావు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# నిషేధ గుట్కాలు విక్రయిస్తే కఠిన చర్యలు !

**తిరుచానూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్.**



తిరుచానూరు, జూలై 08 (మనం న్యూస్) తిరుచానూరు గ్రామ పంచాయతీలో నిషేధ గుట్కాలు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని దుకాణదారులకు హెచ్చరించిన తిరుచానూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్. దుకాణాలను తమ పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించి నిషేధ గుట్కాలు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.